The Largest Circulated Christian Magazine

The True Spiritual Light of Christian Faith

# స్వర్ణదీపిక

క్రైస్తవ ఆధ్యాత్మిక, రాజకీయ పత్రిక

RNI No. 52996/95

సంపుటి 30 - సంచిక 1-2 జనవరి - 2025 విడిప్రతి 50/-రూ॥లు

*Congratulations*

**PRESIDENT**

## DONALD TRUMP



## శ్వేత సౌధ కిరీటధారి

దేవునియెదుట మారుమనస్సు పొంది
మన ప్రభువైన యేసుక్రీస్తునందు
విశ్వాసముంచవలెను.

అపొ.కా. 20.21

దేవ దండల మినిస్ట్రీస్ నిర్వహించు

# మారుమనసు సంతోషం

## ఆధ్యాత్మిక మహోత్సవాలు



దైవజనులు

**దేవ S దండల గారు & టీమ్**

**స్పందన , విజయవాడ**

**2025 ఫిబ్రవరి 16, 17**

ఆది, సోమ వారాలు ప్రతి రోజు సా. 6 గం.లకు

వికాస్ కాలేజీ రోడ్,
టీచర్స్ కాలనీ
సచివాలయం దగ్గర

# నున్న

నున్న & పరిసర ప్రాంత దైవజనుల
ప్రార్థనలు సహకారముతో...

---

# బైబిల్ కాలెండర్

## ప్రతిరోజు భారంతో ప్రార్థించండి

- దైవజనులు దేవ గారి సేవలన్నిటి కోసం ప్రార్థించగలరు
- సభల్లో ప్రజల రక్షణ తీర్మానం కోసం
- స్థానిక సంఘాలలో గొప్ప ఉజ్జీవం, దైవజనుల ఐక్యత కోసం సైతాను కార్యాలు లయమైపోవాలని
- మంచి వాతావరణము కోసం
- ప్రజల ప్రయాణాలలో దేవుని తోడు కోసం
- సౌండ్ సిస్టమ్, లైటింగ్ కోసం

## 2025 with JESUS

**January**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

**February**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | |

**March**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

**April**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

**May**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**June**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | | | | | |

**July**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

**August**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | | | | | | |

**September**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

**October**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

**November**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | | | | | | |

**December**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

**For more details**

**94 90 11 33 00**

సంపుటి 30 సంచికలు 1-2
జనవరి 5, 20-1-2025

# స్వర్ణదీపిక

RNI No. 52996 / 95



పబ్లిషర్ & సంపాదకులు
**బెల్లంకొండ శివాజి రాజు**

గౌరవ సంపాదకవర్గం :
**కె. రూఫస్,** సీనియర్ జర్నలిస్ట్
**జి. దీక్షా ప్రసాద్,** సీనియర్ జర్నలిస్ట్,
President, Editors Guild of South India
**జిల్లెళ్ళ ప్రసాద్,** Social Devp. Consultent
**జాన్‌పాల్ నారికిమెల్లి,** ఆరాధన టి.వి.

కరస్పాండెంట్స్ :
**కొండెపోగు ప్రత్యూష్,** ప్రకాశం జిల్లా
**పాలపర్తి శేఖర్,** తూ॥గో॥జిల్లా
**గొంగటి విక్టర్,** సికింద్రాబాద్
**వై. ఇమ్మానుయేల్,** విశాఖపట్టణం

*లీగల్ ఎడ్వైజర్స్ :*
**రెవ. దాసరి నవీన్**
B.Com., B.L., B.Ed., DES, Geneva
S/o. Vedasri Rev. Dr. D.V. Daniel
94944 77951
**బుల్లా పూర్ణచంద్రరావు,**
Advocate, B.Sc., B.L - 90321 01701

**న్యాయపరమైన అన్ని విషయములు**
**విజయవాడ న్యాయస్థానాల**
**పరిధికి లోబడి మాత్రమే.**
**ఈ పత్రికలో ముద్రించే వ్యాసాలు**
**ఆయా రచయితలవి గానే పరిగణించగలరు.**



**Office Address:** Swarnadeepika,
Do.No.26-14-70, 3rd Floor,
Lavanya Residency,
Opp. Zymkhana Ground,
Vijayawada - 520 003, 7207207281
e-mail : swarnadeepika1993@gmail.com





**దైవం మానవ రూపేణ**
గేరా దినకరన్ ప్రభు
6వ పేజీలో



**50 యేళ్ళ క్రితం హెబ్రోనులో ఏం జరిగింది?**
20వ పేజీలో

**సూక్ష్మజ్ఞానంతో సత్యాన్వేషణ**
బిషప్ పి. స్వర్ణన్ రాజు
7వ పేజీలో





**పూనాలో రిక్షావాలా (కథ)**
-ప్రణవి
29వ పేజీలో



**ప్రపంచం తలదించుకున్న రోజు**
9వ పేజీలో

**పవిత్ర తల్లులు పారిశుధ్య కార్మికులు**
32వ పేజీలో




**అమెరికా ఫస్ట్ ఇండియా బెస్ట్**
10వ పేజీలో





The Rise of the Son Over the Sunrise State
G. Deeksha Prasad
34th Page



**అపవాది కుతంత్రం**
వంగూరి సురేష్
12వ పేజీలో

Is Life Meaningless? A Journey through Philosophy and Faith
Nova S Kolikapudi
36th Page



**తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడుల పంట**
15వ పేజీలో





The Week of Prayer for Christian Unity
Ashok Kumar
37th Page


రచయితలు పాఠకులు స్వర్ణదీపికలో వచ్చే ఆర్టికల్స్ పై మీ అభిప్రాయాలు లేదా అభినందనలు క్లుప్తంగా **7207207281** కు వాట్స్అప్ ద్వారా పంపగలరు. మీకు, మాకు ప్రేరణగా 'లేఖలు' శీర్షికన ముద్రణకు అనువైనవి మాత్రమే ముద్రించగలం.


**స్వర్ణదీపిక చందా వివరాలు : ఫోన్ పే మరియు గూగుల్ పే 720 720 7281** పై నెంబర్‌కు చందా పంపిన వారు ఫోన్ చేసి తెలియజేయగలరు. మీ పూర్తి పోస్టల్ అడ్రస్ వాట్సప్ ద్వారా పంపగలరు.
**సంవత్సర చందా 500/- రూ.లు**
**జీవిత సభ్యత్వాలు లేదా విరాళాలు మీ స్వేచ్ఛానుసారం పంపగలరు.**

**Central Bank of India** Swarnadeepika
A/C No : 121688517, IFSC Code : CBIN0282336
Branch : Mango Market, Vijayawada - 520 003

# "స్వర్ణదీపిక"కు అభినందనలు

### శుభాకాంక్షలు

స్వర్ణదీపిక ఇప్పుడు మళ్ళీ మా ముందుకు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం. ఈ సంచికలో ప్రధానం గా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమానికి కొత్త చిగుళ్ళు శీర్షిక బాగుంది. శ్రీ బెజవాడ విల్సన్ గారు నిజంగా పీడిత వర్గాల ఆశజ్యోతి. వీరి ఆర్టికల్ కూడా చాలా బాగుంది. ముఖ్యంగా ప్రతి క్రైస్తవుడు ఈ పుస్తకం చదివి తీరవలసినదే. ఎందుకంటె ఎన్నో విషయాలు ఈ పుస్తకం ద్వారా తెలుప బడుతుంది. మీకు నా ప్రత్యేక శుభాకాంక్షలు.

**డా॥ ఊరందూరు సురేంద్ర బాబు** (నెల్లూరు)
రాష్ట్ర అధ్యక్షులు, ఏబిసియఫ్, ఆంధ్రప్రదేశ్

### శుభాశీస్సులు

అణ్వాయుధాన్ని మించిన శక్తి అక్షరా యుధానికున్నది బతుకులను మోక్షం వైపు మళ్ళించే పసిడి ప్రకాశం ఆధ్యాత్మిక పత్రికా ప్రయాణం మూడు దశాబ్దాల పాటు పరిశు ద్ధాత్మ జ్వాలలను దైవ జనాంగపు గుండె లోతున మండించి నిత్య నూతన మహిమాన్విత సొబగులతో పునః ప్రయాణమౌతున్న స్వర్ణ దీపికకు, సారథి సహోదరులు శివాజి రాజు గారికి శుభాశీస్సులు.

**పాస్టర్ జాన్ డగ్లస్**
తాడేపల్లి రీజినల్ పాస్టర్స్ ఫెలోషిప్

### సంఘ ప్రదీపిక

20-10-2024 స్వర్ణదీపిక పత్రిక చాలా బాగుంది. "భారతీయత అంటే" అనే 5-11-2000 సంపాదకీయం చాలా అర్ధ వంతంగా ఉంది. మానవుని విజ్ఞానం - మత విశ్వాలలోను సాంస్కృతిక తీరులలోను పరిణతి వైపు సాగి పోతుంటుంది. నా కిష్టమైందే కొన సాగాలంటే అది మానవ ప్రవృత్తికి వ్యతి రేకంగా ఉంటుంది.

స్వర్ణదీపిక పత్రిక భారత్ సమాజానికి క్రైస్తవ సంఘానికి ప్రదీపిక కావాలని ఆకాంక్షి స్తున్నాను, యేసుప్రభువును ప్రార్థిస్తున్నాను. "పూర్ణమైనది వచ్చినపుడు పూర్ణముకానిది నిరర్థకమగును" 1 కొరింథి 13:11.

**– రాంపురపు డానియల్ ఎజ్రా,** మచిలీపట్నం

### మార్గనిర్దేశిక

స్వర్ణదీపిక క్రైస్తవ ప్రపంచంలో ప్రసిద్ధమైన పత్రికగా ప్రజలకు ఉత్తమ ఆధ్యాత్మిక మార్గ నిర్దేశక వేదిక. పత్రికలో మానవ జీవితానికి సంబంధించిన అనేక అంశాలు చర్చించ బడుతూ, ప్రత్యేకంగా క్రైస్తవ జీవితపు విలువలను నిగూఢంగా వివరించడంలో దృష్టి పెట్టింది. పత్రికలో సమకాలీన సంఘటనలు, ధర్మబోధనలు, మరియు ఆధ్యాత్మిక జీవనశైలిపై ఆసక్తికరమైన వ్యాసాలు ఉన్నాయి. ముఖ్యంగా పాస్టర్ బ్రదర్ శివాజీ రాజు గారి ఆధ్వర్యంలో ఈ పత్రికను ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్నారు, ఇది ప్రజలకు చక్కని మార్గదర్శకం అవుతోంది.

**–రెవ. అల్లూరి విశ్వప్రసాద్**

### స్పందన

మళ్ళీ మనకు క్రైస్తవ సాహిత్య పత్రిక స్వర్ణ దీపిక మనముందు అత్యంత వైభవంగా క్రైస్తవ సాహిత్యానికి ఒక మూల స్తంభంగా నిలబడటం గొప్ప సాహసం అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. బ్రదర్ శివాజీ గారు పత్రిక సంపాదకులుగా, సువార్త సేవకులుగా మనందరికీ సుపరిచితులే. ఈ మధ్య ఆయన్ని స్వయంగా కలిసినప్పుడు నా చేతికి పత్రికను అందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక క్రైస్తవ పత్రికను నడపడం సాహసమే. ఆర్థిక ఇబ్బందుల్ని పరిగణలోకి తీసుకోకుండా కేవలం పత్రిక ద్వారా సువార్త సేవకు తిరిగి స్వీకారం చుట్టినందుకు బ్రదర్ శివాజి గార్ని అభినందించాల్సిందే!!

**అలెగ్జాండర్ మద్దాల,** విజయవాడ

### Central Govt. Ignorance

Raju garu,"Very nice magazine is. Shews it your hard work in every page. Find any printing errors I couldn't. "And when it comes to the articles they are very good. Of them "Jo Murala's BUCHADU impresses, I think, every reader."And regarding false prophets, you tubers, "Aarani Manipur mantalu "tells about the ignorance of central government. "And finally editorial tells about your intention towards the truth about christ that is made known to the world is appreciable.

**B. Purna Chandra Rao,** Mangalagiri

### కనువిప్పు

మొదటి సంచికలోని మృత్యుంజయ గారు వ్రాసిన వారసత్వ పరిచర్య వాక్యానుసారమేనా వ్యాసం గొప్ప కనువిప్పు. చదివి దులుపుకు పోయే వారే ఎక్కువ ఈ రోజుల్లో. విషయం పూర్తిగా అర్థం చేసుకుంటే ఈ వ్యాసం గొప్ప కనువిప్పు.

వివేకంతో నడిచే నాయకుడు అల్లూరి విశ్వప్రసాద్ గారి వ్యాసం నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తి లేదా సంఘం ఎలా ఆశీర్వదించ బడుతుందో చెప్పిన విధానం చాలా బాగుంది.

పత్రికలు చదవటం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో సేవా తత్పరతతో స్వర్ణదీపికను పునరుద్ధించడం నాకు ఒక షాక్ అనిపించింది. మంచి నిర్ణయం తీసుకున్నారు రాజుగారు. క్యూఆర్ కోడ్ ద్వారా 2,000 రూ.లు పంపడం జరిగింది. పత్రికను ప్రోత్సహిస్తూ అప్పుడప్పుడు పంపగలను. పత్రిక అభివృద్ధి చెందాలని నా ప్రార్థన. **–జి. శ్యామ్, నల్గొండ**

### సంపాదకీయం

ప్రపంచ పరివ్యాప్తం క్రీస్తు పర్వదినం అన్న వ్యాసం మూడుసార్లు చదివాను. ఇది చాలా చైతన్యాన్ని నాలో కలిగించింది. నేను మీకు వ్యక్తిగతంగా కలువగలను. స్వర్ణదీపికలో ఆధ్యాత్మిక వ్యాసాలతో పాటు రాజకీయ, ప్రభుత్వపరమైన వ్యాసాలు చాలా అవసరం ఉపాధి అవకాశాలను గూర్చి నర్సింగ్ కోర్సుల వివరాలు నేటి విద్యార్థులకు చాలా అవసరం నేను మొదటి నుండి స్వర్ణదీపిక ఒరవడి ఎరిగిన వాడనే. స్వర్ణదీపికతో విడదీయరాని సంబంధం కలిగి ఉన్న ప్రముఖ రచయిత డా॥ కె.వి. డేవిడ్ లివింగ్ స్టన్ గారిని జ్ఞాపకం చేసుకోవటం చాలా బాగుంది. స్వర్ణదీపిక కొరకు గతంలో వలె నేను మళ్ళీ ప్రోత్సాహకరంగా రీడర్స్‌ని జాయిన్ చేయించగలను.

**–యల్. విజయ్ కుమార్, నెల్లూరు**

### అభినందనలు

స్వర్ణదీపికలో ఇంగ్లీష్ వ్యాసాలు వేయటం ద్వారా స్వర్ణదీపిక గతం కంటే ఒక అడుగు ముందుకు వెళ్ళిందనే చెప్పాలి. "యాంటీ కన్వర్షన్ లా" వ్యాసంలో దేశంలోజరుగుతున్న మత హింసను చాలా స్పష్టంగా తెలియ జేశారు. స్వర్ణదీపికకు అభినందనలు.

**–ప్రవీణ్, హైదరాబాద్**



# ప్రార్థన

**–బెల్లంకొండ శివాజిరాజు,** ప్రధాన సంపాదకులు




**ప్రభూ...** దేశం మత మూర్ఖత నుండి బయటపడాలి. ప్రతి పౌరుడు ఆధ్యాత్మిక, సామాజిక స్ఫూర్తిని కలిగి ఉండాలి. తాను నమ్మిన విశ్వాసంలో మూఢభక్తిని వదిలిపెట్టాలి. తాను తెలుసుకున్న ప్రతి విషయంలో తనకు తానుగా సత్యాన్ని గ్రహించాలి.

ఏ కులస్థుడైన, ఏ మతస్థుడైన ఏ స్థాయి వాడైన పౌరుగువానిని గౌరవించాలి. స్నేహించాలి. ప్రేమించాలి. దేశ రాజకీయాలకు మతాన్ని ముడిపెట్టరాదు. ఎవరి మతం వారిది. ఎవరి అభిమతం వారిది. ఎవరి విశ్వాసం వారిది. మతం వ్యక్తిగతం. స్త్రీ పురుష లింగాలు ఎలా వ్యక్తిగతమో భక్తి విశ్వాసం కూడా అంతే. చట్టాన్ని గౌరవించాలి. చట్టపరిధికి లోనవ్వాలి. అప్పుడే భారతావని వెలుగొందుతుంది.

కాలిఫోర్నియా కార్చిచ్చైనా, ఇసుక ఎడారుల్లో వరదలైనా, భూకంపాలైనా, భక్తి పేరుతో సమకూడిన లక్షలాది ప్రజల తొక్కిసలాటలో మృతి చెందుతున్న వేలాది ప్రజలైనా, ఏకరువైనా, ఖడ్గమైనా ఈ ఉపద్రవాలకు కారణం మానవ తప్పిదాలే.

మమ్ము క్షమించుము తండ్రీ!

ఏ మతావలంబికులైనా, తప్పుచేసిన వానికి శిక్ష తప్పనిసరైనట్లుగానే ప్రకృతి ద్వారా మానవ తప్పదానికి దైవం వేసే శిక్షగా తలపించడం తప్పుకాదు. దేవుడు లేడన్న మూర్ఖవాదులకు తప్ప. దైవంపై భయం, భక్తులుగల వారికి మానవులపైకి వస్తున్న ప్రకృతి వైపరీత్యాలు దేవుని దండనలో భాగమే అన్నది భక్తుల లేదా విశ్వాసుల ప్రగాఢ నమ్మకం.

ముఖ్యంగా విశ్వంలో ప్రధాన స్వార్థ జీవి మనిషి కావటం, ఆ స్వార్థం వల్ల ప్రకృతిని అందులోని వనరుల్ని తనకు కావలసిందానికంటే ఎక్కువగా వృథాచేయటం వల్ల తను తీసుకున్న గోతిలో తానే పడి, దైవాన్ని దూషించి, దైవోగ్రతను మూటకట్టుకుంటున్నాడు. ఇకనైనా మనిషి మారకపోతే దేవుడు మళ్ళీ ఈ భూమ్మీదకు వచ్చి క్రమ రాహిత్య మానవుణ్ణి సరైన క్రమంలో పెట్టక తప్పదు. అందుకే క్రైస్తవ విశ్వాసుల నమ్మకం జగన్నాధుడు యేసుక్రీస్తు రెండవసారి తిరిగి ఈ భూమ్మీద ఖడ్గధారియై రాబోతున్నాడని విశ్వసిస్తారు.

2025లో దేశ ప్రజలంతా మతస్వేచ్ఛ కలిగి మతసామరస్యతతో మెలిగి దేశానికి, సమాజానికి ఎవరి విశ్వాస పరిధిలో వారికి దైవానుగ్రహం ఉండాలని ప్రార్థన.

2025 నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# దైవం మానుష రూపేణ

**– గేరా దినకర్ ప్రభు**



మొన్న బిన్ లాడెన్, నిన్న గడ్డాఫి! చరిత్రలో ఎందరో దుష్టులు హిట్లర్‌వలె బీభత్సాలు సృష్టించి నశించారు. హెబ్రీయులైతే ఏకంగా నాల్గువందల యేళ్లు ఈజిప్టులో బానిసలుగా బ్రతికారు. ఈజిప్టు యెహోవా దేవుని ఎరుగని జాతి. ఐనా ఐశ్వర్యవంతులు కరువుకాలంలో సైతం ఇతరులకు ఆహారమిచ్చారు. వారికున్న ఒకే అభిరుచి విగ్రహారాధన. ఇంతకాలం దేవుడున్నట్లా లేనట్లా? ఉంటే కళ్లు మూసుకున్నట్లా? తన ప్రజల జీవితాల్లో తుఫానులు చెలరేగుతోంటే ఆయన తలవాల్చి నిద్రిస్తున్నాడా? సరే నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు నీతిమంతులా? త్రాసులోని తూనిక రాయికి అంటిన దుమ్మే వారినీతి.

మోషే పుణ్యమా అని ఈజిప్టు సంకెళ్లు తెగిపోయినా, అక్కటి తియ్యటి నీళ్లు, తెల్లటి ఉల్లిపాయలు వారి మనస్సుల్లో ఉండి పోయాయి. అక్కడి యిళ్ళకొరకు ఇష్టదేవతల కొరకు వారు ఆరాటపడ్డారు. మోషే కనుమరుగైనంతనే వారు మరొక దేవతను తయారు చేసికొన్నారు. తప్పుచేశారు.

ధనికులు, దరిద్రులు అని బేధంలేకుండా అందరి తలంపులు ఇంతే. వారి పాపాన్ని పరిహరిస్తాను లేకుంటే నా పేరు జీవగ్రంథం నుండి తుడిచివేస్తావా? అంటూ మోషే దేవుని బ్రతిమాలుకున్నాడు. నిర్గమ 32:32 వారి కొరకు తన ప్రాణమైనా బలిచేస్తానన్నాడు. అందుకే అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల కంటే మోషే వారికి మిక్కిలి ప్రియుడైనాడు.

వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను. అతని నోట నామాటల నుంచుదును.... అతడు చెప్పు నామాటలను వినని వానిని దానిగూర్చి విచారణ చేసెదను. ద్వితీ 18:18 ఇది మోషేకు దేవుని వాగ్దానం, ఈ ప్రకారం మోషే మాట వినని ప్రజలు వాగ్దాన దేశం చేరలేదు.

పద్నాలుగు వందలయేళ్ల తర్వాత గలిలయ రాష్ట్రంలో యేసు జన్మించారు. ఆయన పంచిపెట్టిన రొట్టె ముక్కలతో కడుపు నింపుకున్న ఐదువేల మంది "నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకున్నారు. యోహాను 6:14.

నజరేతుకన్య గర్భం దాల్చడం (యెషయా 7:14) ఆమె బెత్లహేములో ప్రసవించడం (మీకా 5:2), రామాలో అంగలార్పు (యిర్మీయా 51:15) తన కుమారుని దేవుడు ఈజిప్టు నుండి పిలవడం (హోషే 11:1), యేసును ముప్పైవెండి కాసులకు అమ్మివేయడం (జెక 11:12), ఆయన అంగీకొరకు చీట్లు వేయడం (కీర్తన 22:18) ప్రక్కలో బల్లెపు గాయమయినా ఎముకలే విరుగకపోవడం (కీర్తన 34:20), ధనవంతునితో సమాధి (యెషయా 53:9) ఇవి నెరవేరిన కొన్ని లేఖనాలు. వీటిని పలికిన ప్రవక్తలకే అర్థంకాని విచిత్ర వాక్యాలు. ఎంత పాండిత్యంగల కవియైనా ఇలాటి పాత్రను సృష్టించి రాయడం అసాధ్యం. ఇంతమంది ఇంత ఖచ్చితంగా ప్రవచించడం ఊహకందనిది.

యేసు కేవలం మంచి బోధకుడే కాదు, సద్గురువు. ఆయన మనకు మంచి మాదిరికాదు, మాదిరిగా ఉండదగినవాడు. పాపులతో, వేశ్యలతో సాంగత్యం చేయడు. ఆయన మత చాంధస్సుడు కాదు. మతాచారాల నిష్టగలవాడు కాదు. పొరుగువారిని ప్రేమించని వాడు కాదు. ఆయన అబద్ధ ప్రవక్త కాదు. మాంత్రికులు మృతులలో నుండి లేవరు. ఆయన సాతాను కాదు. దయ్యాలను సిలువ వేయలేరు. వాటికి రక్తముండదు. ఆయన జీవితం కల్పిత కథ కాదు. కల్పిత పాత్రలకు చరిత్ర ఉండదు. అవి యుగాన్ని విభజింపవు. ఆ పేరుతో క్యాలెండర్లు రూపొందవు. ఇంకా ఈయన ఎవరో, నాకెందుకు అనుకుంటున్నావా!?

ఆయన నరుని రూపంలో రక్తమాంసాలతో అరుదెంచిన దేవుడు. "దైవం మానుష రూపేణ". దేవుని ప్రేమను అందరికీ రుచిచూపించిన దైవ కుమారుడు. అవునన్నా కాదన్నా, ఆయన అందరికి ప్రభువు. పరిశుద్ధులకు పాపులకు, రాజులకు పేదలకు, ధనికులకు దరిద్రులకు, బలశాలులకు బలహీనులకు, పండితులకు పామరులకు, నాకూ నీకూ ఆయనే ప్రభువు ఆయనను నమ్మితే నిత్యజీవం. నీవు ధన్యుడవు.

*

**ఆదౌ వాద ఆసీత్, స చ వాద ఈశ్వరాభి ముఖ ఆసీత్,**
**స చ వాద ఈశ్వర ఆసీత్ స ఆదా ఈశ్వరాభిముఖం ఆసీత్**
యోహన లిఖితః సుసంవాదః 1:1

**సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి**

# ఆంతరిక సూక్ష్మ జ్ఞానంతో సత్యాన్వేషణ

– బిషప్ పి. స్పర్జన్ రాజు



మనదేశం అన్ని మతాలకు పుట్టినిల్లు. భారతీయులు దైవభక్తిని కలిగినవారు. భక్తి భావాలతో ధ్యానిస్తారు. శాంతి సమాధానా లతో జీవించాలని కోరుకుంటారు. ఆదర్శ వంతమైన సంస్కృతికి, నాగరికతకు పేరు గాంచినది మనదేశం. ప్రపంచంలో ఎన్నో రకాల మతాలున్నాయి. మతాల చరిత్రలు, మత గ్రంథాలు చదవటం ద్వారా ఎన్నో సత్యాలను మనం తెలుసుకోగలుగుతాము. ప్రతిరోజు టివి ఛానల్‌లో ఎన్నో వేదాంతాలు, సిద్ధాంతాలు వింటున్నాము. ఒక్కో దేశం ఒక్కో మతానికి విశిష్టత సంతరించుకున్నట్లు ప్రపంచ పర్యటన చేస్తున్నవారు తెలియజేస్తున్న సత్యం. ఎవరి మతికి తోచిన మతాన్ని అవలంబించే హక్కు వారికి ఉంది. ఇది జన్మహక్కు. ఎడారిలో వెళ్ళినా గమ్యం అక్కడికే నంటారు. వేరు వేరు గమ్యాలు నదులన్ని ప్రవహించి సముద్రంలో కలిసిపోతాయి. పేర్లు వేరువేరుగా ఉండవచ్చు. వేరు వేరు గమ్యాలు అంతా ప్రార్థించేది ఆ భగవంతుడినే కదా. ఏ దారి అయినా అందరు వెళ్ళేది అక్కడికే నంటారు. సర్వ మత సిద్ధాంతాలు వేదాంతాల సమ్మేళనం సర్వం సమ్మతం అంటారు. ఇది చాలా బాగుంది, ప్రపంచంలో ఎక్కువ మంది ప్రజలు దేవునిని నమ్ముతారు. కొందరు అసాధారాణమైన దైవశక్తి మీద నమ్మకం ఉంచుతారు. మరికొందరు దేవుని గాని, దేవుని ఉనికి గాని నమ్మటం లేదు. దేవుని వల్లనే సృష్టి యావత్తు సృష్టింపడిందని నమ్ముతున్నవారూ వున్నారు.

ఈ సృష్టి ఏదో ఒక అణువులో నుండి పరిణామ సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా ఋజువు చేయడానికి డార్విన్ ప్రయత్నించిన విషయం అందరికీ తెలుసు. అయితే మరో సంగతి కూడా ఆలోచించాలి. ఏదైనా ఒక వస్తువు వున్నదంటే దాని నిర్మాత వుండాలి గదా. అలాగే సృష్టికర్త అనేవాడు లేకుండా సృష్టిలో ఏదీ వుండదన్న సత్యాన్ని మనం తెలుసుకోవాలి. ఈ సృష్టికర్తను "దేవుడు" అన్నారు. దేవుని వలననే మానవుడు సృష్టించబడినాడు అని బైబిలు నేర్పిస్తుంది. దేవుడు లేడు. సృష్టికర్త లేడు. ఉన్నదంతా దానికదే పుట్టుకు వచ్చి పరిణామం చెంది పరిపూర్తి అవుతుంది అనేది నాస్తికవాదం, హేతువాదం అవుతాయి. ప్రతి వ్యక్తి దేవునియందు విశ్వాసం కలిగి జీవించాలి. క్రైస్తవ విశ్వాసము దేవునిపైననే ఆధారపడి వున్నది. దేవుడు మనకిచ్చిన అంతరంగిక సూక్ష్మ జ్ఞానముద్వారా బాహ్య ప్రపంచంలో ఉన్న జ్ఞానాన్ని అన్వేషించాలి. బాహ్య ప్రపంచ జ్ఞానంతో అంతరంగిక సూక్ష్మజ్ఞానాన్ని పరీక్షించాలి. అప్పుడు మాత్రమే సత్యం ఏమిటన్నది మనం గ్రహించగలుగుతాము. బైబిలులో కీర్తనలు 14:1లో "దేవుడు లేడని బుద్ధిహీనులు తప్ప తమ హృదయంలో అనుకొందురు. వివేకము కలిగి దేవుని వెదుకు వారు కలరేమో దేవుడు ఆకాశమునుండి నరులను పరిశీలించెను.

అపోస్తలుడైన పౌలు రోమా 1:18,21 లలో ఈ రీతిగా వ్రాశాడు. దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలు పరచబడుచున్నది. ఎందుకనగా దేవుని గూర్చి తెలియ సఖ్యమేదో అది వారి మధ్య విశదమై ఉంది. దేవుడు అది వారికి విశదపరచును. ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్య శక్తియు, దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టించబడిన వస్తువులను గురించి ఆలోచించటం వలన తేట బడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని ఎరిగియు దేవుని మహిమపరచలేదు. కృతజ్ఞతా స్తుతులు చెల్లింప లేదు. తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమయమయ్యెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులయిరి. అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు.

సత్యము సత్యమును కనును. అసత్యము అసత్యమునే కనును. అలాగే స్వార్థ పూరిత మోసం స్వార్థ పూరితమైన మోసమునే కనును. నైతిక విలువలను ఈ లోకమునకు అనుగ్రహించే నీతి మంతుడు ఒకడున్నాడు. ఆయనే సత్యవర్తనుడు. దేవుని నమ్మని వారిని అపనమ్మకస్తులు అంటారు. దేవుని ఉనికినే నమ్మని వారిని నాస్తికులు అంటారు. బలమైన హేతువులను రుజువులను వెదకేవారిని హేతువాదులంటారు. దేవుని నమ్మే వారిని విశ్వాసులు అంటారు. దేవుడు ఉన్నాడని విశ్వాసం మాత్రమే చాలదు. ఆ దేవుడెవరు? ఆ దేవుడు ఈ పాప లోకానికి ఏం చేశాడు? పాప మానవాళిని క్షమించి మోక్ష రాజ్యంలో యుగయుగాలు ఆయనతో ఉండే ఏర్పాటు చేసినది ఎవరు? అనే సత్యాన్ని అన్వేషిస్తే చాలా విషయాలు గ్రహించగల్గుతాము.

*

ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైక్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు

దేవునికి మహిమ
Glory to God

మానవ సేవ
Service to Humanity

# క్రీస్తు సంఘము CHURCH OF CHRIST

బైబిల్ విశ్వవిద్యాలయము BIBLE UNIVERSITY

# జాక్‌నెల్ ఇన్‌స్టిట్యూట్

# JACK NELLE INSTITUTE

"..... ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము." 2 తిమోతి 2 : 2

*".... Commit these to faithful men who will be able to teach others also." 2 Tim. 2 : 2*

## బైబిల్ ట్రైనింగ్ అడ్మిషన్ల వివరములు

సి.బి.ఎస్. (6 వా॥ము) : ప్రతి సం॥రం ఏప్రియల్-మే
డి.బి.ఎస్ (3 నెలలు) : ప్రతి సం॥రం సెప్టెంబర్,డిసెంబర్, మార్చి
ఎ.బి.ఎస్ (2 సం॥రాలు) : ప్రతి సం॥రం సెప్టెంబర్
బి.బి.ఎస్ (3 సం॥రాలు) : ప్రతి సం॥రం సెప్టెంబర్

## BIBLE TRAINING ADMISSIONS

CBS (6 WKS) : EVERY YEAR APRIL-MAY.
DBS (3 MONTHS) : EVERY YEAR SEP,DEC,MAR.
ABS (2 YRS) : EVERY YEAR SEPTEMBER.
BBS (3 YRS) : EVERY YEAR SEPTEMBER.


అన్ని కోర్సులు, ఇంగ్లీషు, హిందీ మరియు తెలుగు మీడియంలో, పురుషులు, స్త్రీలు, దంపతులకు కలవు. టెక్నికల్ కోర్సులు అనగా కంప్యూటర్, టైలరింగ్, ప్రింటింగ్ మొదలగునవి కూడా నేర్పబడును. ఉచిత శిక్షణ, స్టేషనరీ, స్టైఫండ్, ప్రాథమిక వైద్యం, భోజనం మరియు వసతి (పురుషులకు, స్త్రీలకు మరియు దంపతులకు ఉచిత శిక్షణ కలదు).

ALL COURSES AVAILABLE IN ENGLISH, HINDI & TELUGU MEDIUM FOR MEN, WOMEN & COUPLES WITH TECHNICAL COURSES LIKE COMPUTERS, TAILORING, PRINTING, ETC. FREE TRAINING, STATIONARY, STIPEND, BASIC MEDICAL CARE, BOARDING & LODGING (SEPARATE ACCOMMODATION FOR MEN, WOMEN & COUPLES).

★COMPUTERS ★OFFEST PRINTING ★BINDING ★TAILORING ★HOME APPLIANCES★

బైపాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి దగ్గర, నిడమానూరు - 521104. కృష్ణాజిల్లా, విజయవాడ. ఆంధ్ర ప్రదేశ్. 9848144702.

# ప్రపంచం తలదించుకున్న రోజు




అది నిశిరాత్రి – మంచిని, మానవతను మంటగలిపిన రాత్రి మమతానురాగాలను మట్టుబెట్టిన రాత్రి – ప్రేమమూర్తుల త్యాగనిరతికి, స్వచ్ఛంద సేవా తత్పరతకు సమాధి కట్టిన రాత్రి – మతోన్మాద, మదోన్మత్త ముష్కరులు వికటాట్టహాసాలతో, ప్రళయ భీకర గర్జనలతో దద్దరిల్లిన భయంకర కాళరాత్రి – యుగయుగాల, తరతరాల మానవ చరిత్రకు, సంస్కృతికి మాయనిమచ్చ తెచ్చిన రాత్రి – ప్రభువాజ్ఞ నెరవేర్చునకు, దీన, హీన జనుల స్వస్థతకై జీవితాన్ని సమర్పణ చేసిన ఒక త్యాగమూర్తి, ముక్కుపచ్చలారని ఆయన కుమారులిద్దరు, అగ్ని కీలల్లో కాల్చబడి, మాడి మసిబారిన మాంసపు ముద్దలైన ఘోర కలికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలచిన ఆ, హేయమైన రాత్రి – చరిత్రలో అంత్యకాల సంకేతంగా నిలిచిపోయే ఆ – రాత్రి – అదే 1999 జనవరి 22.

అది – ఒరిస్సా రాష్ట్రంలో కియోంఝర్ జిల్లాలోని మనోహర్పూర్ గ్రామం. ఆస్ట్రేలియా నుంచి వచ్చి మన దేశంలో స్థిరపడిన సువార్తికుడు గ్రాహం స్టెయిన్స్, తన ఇద్దరు కుమారులతోను, మరో ఇద్దరు సహచరుల తోను కలసి మిషనరీ కార్యక్రమం నిమిత్తం మనోహర్పూర్ వెళ్లారు. తిరిగి వచ్చేటప్పుడు, ఆ ఊరు సమీపంలోని ఒక చర్చి బయట, స్టెయిన్స్, ఆయన తొమ్మిదేళ్ళ కుమారుడు ఫిలిఫ్స్, ఏడేళ్ల కుమారుడు తిమోతిలతో కలసి తమ జీపులో నిద్రించారు. అక్కడికి కొద్ది దూరంలోని ఒక ఇంటిలో స్టెయిన్స్ మిత్రులిద్దరూ విశ్రమించారు. ఆ రోజు అర్ధరాత్రి సమయంలో సుమారు వందమంది. భజరంగ్ దళ్ గూండాలు, దారాసింగ్ అనే ఒక నేరస్థుని నాయకత్వంలో వచ్చి, స్టెయిన్స్, ఆయన కుమారులిద్దరు నిద్రిస్తున్న జీపు మీద పెట్రోలు పోసి నిప్పంటిచారు. ఆ జీపుకు సమీపంలోని మరో వాహనాన్ని కూడా ఇదే విధంగా తగులబెట్టారు. జీపులో మంటల్లో చిక్కుకున్న ఆ తండ్రి, పిల్లలు హాహాకారాలు, ఆర్తనాదాలు ఆ నరరూప మతోన్మాద రాక్షసుల గుండెల్ని కదిలించలేక పోయాయి. జీపుతో సహా మాంసపు ముద్దలై మాడిపోయారు, ఆ ముగ్గురు. ఆ ఘోర కలికి కారకులైన దుండగులు 'జై భజరంగబలి జై దారా సింగ్.' అని నినాదాలు చేస్తూ అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

## హిందూ మతోన్మాద శక్తులను నిషేధించాలి







శుక్రవారం 24 జనవరి 2025, ముషీరాబాద్ – రామ్ నగర్..

కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవ రిజర్వేషన్లను పట్టించు కోవడం లేదని బీజేపీ పాలిత రాష్ట్రాలలో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని ది నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్ అధ్యక్షులు సి.ఏ డేనియల్ ఆడమ్స్ తెలిపారు. గురువారం మణిపూర్ చెలరేగుతున్న హింసను తక్షణమే ఆపాలని ఎన్సీఐసీ ఆధ్వర్యంలో ఇందిర పార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జస్టిస్ చంద్రకుమార్, ఎన్సీఐసీ అధ్యక్షులు డేనియల్ ఆడమ్స్, గోనే సాల్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 600 రోజులుగా మణిపూర్‌లో చెలరేగుతున్న హింసకాండను ఆపడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రోజుకు క్రైస్తవులపై భారత దేశంలో 20 దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా క్రైస్తవులకు బీజేపీ పాలిత రాష్ట్రాలలో రక్షణ లేదని తెలిపారు. మణిపూర్ చెలరేగుతున్న హింసకాండను తక్షణమే ఆపాలని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాలలో బిల్లు తేవాలని బిజెపి పాలిత రాష్ట్రాలలో పాస్టర్లకు చర్చిలకు క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యేక క్రైస్తవ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ ధర్నాలో క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సాధు సత్యానంద్, కెనడి, క్రిస్టియన్ సంఘాల జెఏసి నేత జెరుసలేం మత్తయ్య హాజరై హిందూ మతోన్మాద శక్తులను, ముఖ్యంగా భజరంగ్ దళ్‌ను నిషేధించాలని కోరారు. ఒరిస్సా రాష్ట్రంలో హత్యకు గురైన గ్రాహం స్టెయిన్స్ వారి ఇద్దరు కుమారులు 26వ వర్ధంతి సందర్భంగా "బ్లాక్ డే" నిర్వహించారు. బిషప్ విల్సన్ సింగం, రాధా మాథ్యూస్ మరియు అనేక మంది క్రైస్తవ నాయకులు ప్రజలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేసారు.

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**

# అమెరికా ఫస్ట్-ఇండియా బెస్ట్

-డోనాల్డ్ ట్రంప్



*దేవుడు జ్ఞాన బలములు కలవాడు. ఆయన కాలములను సమయములను మార్చువాడై యుండి, రాజులను త్రోసివేయుచు, నియమించుచు ఉన్నవాడును. వివేకులకు వివేకమును, జ్ఞానములకు జ్ఞానమును అనుగ్రహించువాడునై యున్నాడు. (దానియేలు 2:20) సర్వాతీతుడు మనుష్యుల రాజ్యాలపై అధికారి అని సజీవులంతా తెలుసుకునేటట్లు ఇలా జరుగుతుంది. తాను ఎన్నుకున్న వారికే ఆయన తన రాజ్యాలను ఇస్తాడు. చరిత్రగతులు రాజకీయ మార్పులు దేవుని అధీనంలో ఉన్నాయి. (సం)*

శ్వేతసౌధ కిరీటధారి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార సమయంలో అత్యధిక గౌరవం పొందిన దైవ సేవకుడు బిల్లీ గ్రహం గారి కుమారుడు ఫ్రాంక్లిన్ గ్రాహం తొలుత ప్రార్థన చేశారు. ప్రవక్త దానియేలు చేసిన విధంగా కాలములు సమయములు మార్చు వాడవు నీవే. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్‌ని అధ్యక్షునిగా చేసి మరొసారి అమెరికాని ఆశీర్వదించిన దేవాది దేవునికి నిండు కృతజ్ఞతలు.

మా తండ్రివి మా దేవుడవు నీవే. ఒకరిని రాజుగా చేయగల వాడవు ఒకర్ని రాజుగా తృణీకరించువాడవు నీవే. సమస్తము నీ వశములో ఉన్నవి. మోషేను అహరోను చేతులెత్తి పట్టుకుని ఇశ్రాయేలీయులను కాపాడునట్లు డోనాల్డ్ ట్రంప్‌కు రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు అయిన నీ కుమారుడైన విమోచికుడైన క్రీస్తు యేసు నామములో ప్రార్థించి ఆశీర్వదించుచున్నాను.

**ప్రార్థనా అనంతరం**

అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎడమ చేతిని బైబిల్ పై ఉంచి కుడి చేతిని పైకెత్తి దేశాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేస్తూ నేను అమెరికా అధ్యక్ష కార్యాలయం పట్ల విశ్వాసంతో ఉంటాను. నా సామర్థ్యం మేరకు దేశాన్ని సంరక్షిస్తాను. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాను. అని ప్రమాణం చేశారు ట్రంప్.

1861లో అబ్రహం లింకన్ ప్రమాణస్వీకారానికి ఉపయోగించిన బైబిల్‌తో పాటు తన సొంత బైబిల్ చేత్తో పట్టుకుని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు.

ట్రంప్ ప్రమాణ స్వీకారినికి ముందు ఉపాధ్యక్షుడిగా జెడి వాన్స్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌లోని రొటుండాలో అట్టహాసంగా జరిగిన ప్రమాణోత్సవానికి ప్రపంచ దేశాలకు చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరిలో పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలున్నారు.

ఈ ప్రమాణస్వీకారానికి ముందు జోబైడన్ దంపతులు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్వేత సౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రొటుండా ఇండోర్‌కు జో బైడెన్ ట్రంప్ ఒకే

**సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి**

వాహనంలో కలిసి వెళ్లారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జ్ డబ్ల్యు బుష్, లారా బుష్ తదితర అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు.

అమెరికా సుప్రీంకోర్టు నుంచి తొమ్మిది మంది జడ్జీలు వేడుకలో పాల్గొన్నారు. భారత్ తరపున ఈ వేడుకకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ హాజరయ్యారు. ప్రధాని మోడీ తరపున అభినందన



నా ప్రియ మిత్రుడు ట్రంప్ -పి.యం మోడి

సందేశం లేఖను ట్రంప్‌కు అందజేశారు. భారత తరపున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కడం పట్ల జైశంకర్‌హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో భారత్ తరపున ముకేశ్ అంబానితో పాటు పారిశ్రామిక దిగ్గజాలు హాజరయ్యారు. ఈ వేడుకను పురస్కరించుకుని నిర్వహించిన మ్యూజికల్ షో పరేడ్ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

తన తొలి ప్రసంగంలో రోనాల్డ్ ట్రంప్ కొంత ఉద్విగ్నానికి గురై దేవుని దయతో తుపాకి కాల్పులు నుండి బయటపడ్డాను. రెస్టారెంట్లో కాల్పులు జరగకుండా చూస్తాను. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తాను. ప్రపంచ దేశాల్లో గౌరవాన్ని పొందుతాను. శాంతిభద్రతలను కాపాడుతాను. మేము బెదిరిపోము. విచ్ఛిన్నం కాము. విఫలం కాము. ఇవాల్టి నుంచి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఒక స్వేచ్ఛ సార్వభౌమ స్వతంత్ర దేశంగా ఉంటుంది. భూమిపై అమెరికా గొప్ప అత్యంత శక్తివంతమైన అత్యంత గౌరవనీయమైన దేశంగా దాని సరైన స్థానాన్ని తిరిగి పొందుతుంది. యావత్ ప్రపంచం విస్మయం చెందేలా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచ ప్రశంసలు పొందుతుంది.

అనేక ఆటుపోట్లు తట్టుకొని నిలబడడం ఇక అమెరికా స్వర్ణ యుగం కాబోతుందని అన్నారు.

దేవుడిచ్చిన ఈ అధికారాన్ని ట్రంప్ ఏ టెంపరితనం లేకుండా దేవునికి భయభక్తులు కలిగి పరిపాలిస్తే దేవుడు తప్పకుండా ఆశీర్వదిస్తారు. ప్రపంచానికే కిరీటంగా నిలబెడతాడు. శ్వేత సౌధానికి రెండవసారి డోనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం దేవుని చిత్తం. డొనాల్డ్ ట్రంప్ నిమిత్తం ప్రపంచ క్రైస్తవులు ప్రార్థించాలి.

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారతదేశ ప్రధానమంత్రి ఫోన్ ద్వారా మాట్లాడి తన శుభాకాంక్షలు అందజేసారు. భారత, అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువుడు కూలంకషంగా చర్చించారు. ప్రపంచశాంతి, శ్రేయస్సు, భద్రత కోసం అమెరికా భారత్ కలిసి పనిచేస్తాయని ప్రధాని మోది పేర్కొన్నారు. "ఎయిర్ ఫోర్స్ వన్" లో విలేఖర్లతో మాట్లాడారు. మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కి వెళ్తున్నట్లుగా సమాచారం. దీనిద్వారా ఇండియా అమెరికా సత్సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశాలు కనబడు తున్నాయి.



ట్రంప్ ఫ్యామిలి

ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు




# దుర్బోధలూ మోసాలూ

–వంగూరి సురేష్

అపవాది ఎలా పతనమయ్యాడో మనకు తెలుసు. అపవాది ఎలాగ దేవుని స్థానాన్ని ఆశించాడు? అసలది జరిగే పనేనా? అంత మూర్ఖంగా అపవాది ఎలా ఆలోచించాడు? అది మనకు అర్థం కాదు. బహుశా నిత్యత్వంలో అర్థమవుతుంది.

తను పడద్రోయబడినప్పటి నుంచి, అపవాది చేస్తూ వస్తున్న పని ఒక్కటే... ప్రజలను మోసం చేయటం. దేవునికి వ్యతిరేకంగా ప్రవర్తించేలా మనుషుల్ని ప్రేరేపించటం. వాయుమండల సంబంధమైన అధిపతి అంటే అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతి... అదీ వాడి గురించి ఎఫెసీ పత్రిక ఇస్తున్న నిర్వచనం...

ఆదాము, హవ్వల్ని ఏం చేశాడు? వారు దేవునికి అవిధేయు లయ్యే విధంగా వారి చేత పండు తినిపించాడు. ఆ పండు తిన డానికి కొన్ని కారణాలు నమ్మబలికాడు. యేసుక్రీస్తుని శోధించి నప్పుడు కూడా అదే వాడి ప్రయత్నం. తండ్రికి అవిధేయత చూపితే, ఎంత సూక్ష్మంగా అయినా సరే, వాడికదే చాలు.

**మొదటిగా** ప్రకటన గ్రంథంలో తుయతైర సంఘంలో జరిగిన ఒక సందర్భం. తుయతైర సంఘంలో, ఒక స్త్రీ, తనను తాను ప్రవక్తిగా చెప్పుకుంటూ, దుర్బోధలు చేస్తూ వచ్చింది. సంఘం ఆ ప్రవక్తి చేసిన బోధల్ని ఖండించక పోగా, ఆ విషయం చూసీ చూడనట్టుగా ఉందట (ప్రకటన 2:20). ఆమె ఏమి బోధిం చిందో వివరాలు లేవు కానీ, అవి లోతైన మర్మాలు, గూఢమైన సంగతులు అంటూ ప్రజల్ని మభ్యపెట్టినట్టుగా అర్థమవుతోంది. నిజానికవి 'సాతాను యొక్క గూఢమైన సంగతులు' అని క్రీస్తు అంటున్నాడు (ప్రకటన 2:24).

గమనించారా? అవి దేవుని గురించిన గూఢమైన సంగతులు కాదట. సాతాను గురించిన గూఢమైన సంగతులట. దేవుని సత్యవాక్యాన్ని నేర్చుకోకుండా, అపవాది గురించిన గూఢమైన సంగతులు తెలుసుకోవాలనుకోవటం ఎంత ఘోరం? ఎంత ప్రమాదకరం? అలౌకిక మర్మాలు తెలుసుకోవాలనే కుతూహలం మనల్ని పక్కదారి పట్టిస్తుంది. అటువంటి వాటిని అపవాది ఎంచక్కా ప్రోత్సహిస్తాడు.

సాతాను గురించి లోతుగా తెలుసుకోవటం వలన, సాతాన్ని బాగా హ్యాండిల్ చేయవచ్చుని, తద్వారా తమ ఆత్మీయ స్థాయి ఒక రేంజ్లో ఉంటుందని కొందరు అపోహపడతారు. అది చాలా ప్రమాదకరమైన ఆలోచనా ధోరణి. దుర్బోధల్ని లేక అబద్ధ సిద్ధాంతాల్ని దేవుడెంత సీరియస్‌గా తీసుకుంటాడో, తుయతైరకి రాసిన లేఖ చెబుతోంది.

అబద్ధ బోధకుల్ని tolerate చేయటం తప్పు (2:20).

అబద్ధ బోధల ఏకైక లక్ష్యం... మోసపరచటమే (2:20).

అబద్ధ బోధకుల్ని, వారి అనుచరుల్ని దేవుడు శిక్షిస్తాడు. ఎవరికివ్వాల్సిన ప్రతిఫలం వారికిస్తాడు (2:22, 23).

ఆ బోధలు సాతాను సంగతులు (2:24).

సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి

## సోంపేటలో సువార్తను అడ్డుకోవడం చట్ట విరుద్ధం

### క్రైస్తవులు చట్టపరిధిలో ప్రతిఘటించాలి

2023 వరకు జరిగిన మత దాడుల విషయమై మౌనంగా ఉన్నాము. మరింత పెరిగాయి! 2024లో జరిగిన మత దాడుల విషయమై మౌనంగా ఉన్నాము. ప్రభుత్వాలే మత దాడులకు పరోక్షంగా సహకరించాయి!! 2025లో జరుగుతున్న దాడులు చూస్తుంటే హిందోన్మాదులు ప్రభుత్వంలో బాగంగా మారుతున్నాయి!!!

విశాఖపట్నం కల్వరి చర్చి వారు శ్రీకాకుళం జిల్లా, సోంపేట పరిసర ప్రాంతాల్లో మూడు రోజులు సువార్త మరియు ఆధ్యాత్మిక కూటములు స్థానిక బాప్టిస్ట్ చర్చి సహకారంతో ఏర్పాటు చేసారు. ఈ తరుణంలో హిందూమతోన్మాదులు సువార్తను అడ్డుకొని వారికి తిలకం దిద్దడం ఎంతటి అమానుష ప్రవర్తన. వీరికి స్థానిక పోలీసులు కూడా వంత పాడటం వెనుక ప్రభుత్వ వెన్నుదన్నులు ఉన్నాయని సందేహాలు స్థానికులు వెలిబుచ్చారు.

సదరు సంఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ చేసి రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ మైనార్టీలపై అసత్య సమాచారంతో శతృత్వం కలిగించేలా చేస్తున్నారు. జరిగిన సంఘటనలు పూర్తిగా చట్ట వ్యతిరేకమైనవే కానీ ఇప్పటివరకు ఎవ్వరూ చట్టాన్ని ఆశ్రయించలేనట్లుగా తెలుస్తుంది. చట్ట వ్యతిరేకంగా దాడులు జరిగినప్పుడు కేసులు పెట్టక పోవడం దైవ భక్తి కానే కాదు, క్రైస్తవులు చట్టానికి లోబడి చట్ట పరిధిలో మీ హక్కును కాలదన్ను తున్నప్పుడు కేసులు పెట్టక పోవడం క్రైస్తవులుగా చేస్తున్న పొరపాటు. దేవుడు కూడా హింసించు చున్న సౌలును అడ్డుకున్నాడు. మరొకరు క్రీస్తును బట్టి శ్రమను అనుభవించాలి అంటారు. కేసులు పెట్టి నీవు కూడా పలుమార్లు కోర్టుకు తిరగి శ్రమలో కొనసాగితేనే ప్రభువు నీకు ప్రతిఫలం ఇస్తాడు. క్రైస్తవుడా నేటి రాజ్యంగా పాలనలో దేవుడు అనుగ్రహించిన మత స్వతంత్రపు హక్కులకు దాడుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే హింసలను పరోక్షంగా పెంచినవాడివే అవుతావు. దేవుని రాజ్య సువార్తకు ఆటంకాలను అనుమతించిన వాడివి కూడా అవుతావు. క్రైస్తవులు చట్టపరిధిలో ప్రతిఘటించాలి.



**–జేమ్స్ వికె కుంపట్ల,**
ఏపి క్రిస్టియన్ సొసైటి
8500110777

---

## దుర్బోధలూ మోసాలూ

అబద్ధ బోధకులు అపవాది బలమైన సాధనాలు. అస్సలు సహించరాదు. స్థానిక సంఘం ఈ విషయం సీరియస్‌గా తీసుకోవాలి. ఆ దొంగ ప్రవక్త్రి చేసిన బోధను, 'యెజెబెలు బోధ' అని పిలవటం గమనించాలి.

యెజెబెలు అహాబు భార్య (1 రాజులు 16:30–31) అప్పటి ప్రజలను దారుణంగా భ్రష్టత్వానికి పురికొల్పిన వ్యక్తి. అంచేత అబద్ధ ప్రవక్తలకు ప్రతీకగా ఆమె పేరు నిలిచిపోయింది. సంఘంలో అబద్ధ ప్రవచనాలు చెబుతూ, ప్రజల్ని తప్పు దారి పట్టించిన ఒక స్త్రీని, అలంకారికంగా 'యెజెబెలు' అని ఇక్కడ సంబోధించటం జరిగింది. ఆ దుర్బోధలు అనుసరించేవారికి 'యెజెబెలు పిల్లలు' అని పేరు పెట్టాడు. అంతేకాదు, ఆ బోధల్ని అంగీకరించేవారిని, 'దానితో కూడా వ్యభిచరించువారు' అని చాలా ఘాటుగా దేవుడే అనటం నిజంగా షాకింగ్! ఈ ఒక్క మాట, అబద్ధ ప్రవక్తల్ని దేవుడెంతగా అసహ్యించుకుంటున్నాడో చెబుతుంది.

ప్రభువు మనకిస్తున్న హెచ్చరిక... 'ఏ కొత్త మర్మాలు, కొత్త సిద్ధాంతాలు, కొత్త నియమాల వైపు వెళ్లొద్దు. వాటిని దూరంగా ఉంచండి. మీరు చేయాల్సిందల్లా ఒకటే. నేను వచ్చేవరకు మీరు హితబోధను గట్టిగా పట్టుకుని ఉండండి.' దేవుడు తుయతైర సంఘమ్మీద ఏవేవో బాధ్యతలు మోపటం లేదు. ఆయన వారి నుంచి ఆశిస్తున్నదొక్కటే. వారు హితబోధను గట్టిగా పట్టుకుని, అబద్ధ బోధకుల్ని విసర్జించాలి. సద్బోధ దేవుని నుంచి వస్తుంది. దుర్బోధ అపవాది నుంచి వస్తుంది. సత్సిద్ధాంతానికి కట్టుబడని సంఘాలు, అపవాదికి అనుకూలంగా నడుస్తున్నాయని గుర్తించాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తపడాలి. తుయతైర సందర్భం ఒక గొప్ప సత్యాన్ని వెల్లడిస్తోంది... అబద్ధ సిద్ధాంతాలు దేవుని పేరు మీద చలామణి అవుతున్న అపవాది సంగతులు!

**రెండవదిగా** సిలువలో అపవాదికి చావు దెబ్బ తగిలింది. అందుకని పిచ్చి కోపంతో ఊగిపోతున్నాడు. ప్రకటన 12వ అధ్యాయంలో, అపవాది గురించిన ఈ వివరణ చూడండి... ఎంత స్పష్టంగా ఉందో...

- సర్వలోకాన్ని మోసపుచ్చుతున్నాడు (9వ)
- అపవాది, సాతాను, ఆది సర్పము, మహా ఘటసర్పము... వాడి పేర్లు (9వ) • భూమి మీద పడద్రోయబడ్డాడు (9వ).
- రాత్రింబవళ్ళు సహోదరుల మీద నేరం మోపుతుంటాడు (10వ). • వాడికి సమయం కొంచెమే ఉంది (12వ)
- బహు క్రోధముగా ఉన్నాడు (12వ) • దేవుని పిల్లలపై ఆగ్రహంతో యుద్ధం చేస్తాడు (17వ)

అపవాది సర్వలోకాన్నీ మోసపరుస్తూనే ఉంటాడు. ఎలాగైనా మోసం చేస్తాడు. అందుకు దేనినైనా ఉపయోగిస్తాడు. దేవుని వాక్యాన్ని కూడా వాడుకుంటాడు. వాక్యాన్ని వక్రీకరించి ప్రజల్ని మోసగిస్తాడు. మనమీద నేరాలు మోపుతుంటాడు. యుద్ధం చేస్తుంటాడు.

**ఎలా అపవాదిని జయించటం? వచ్చే సంచికలో...**

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైక్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**


బెస్ట్ ప్రైస్, బెస్ట్ ఆఫర్స్ అన్ని రకాల బ్రాండ్లపై
ప్రైజ్ ప్రొడక్ట్స్‌లో కొనండి!
ప్రతి ప్రొడక్ట్ పై తగ్గింపు పొందండి !!
ఫైనాన్స్ ఫెసిలిటీ కలదు
T&C apply
SENNHEISER
YAMAHA
Zildjian
Stranger
Havana
ALESIS
Roland
CASIO
KORG
STAY MUSIC
Focusrite
PreSonus
0% వడ్డీ
Best Service | Best Price | Best Brands | Best Offers
EMI IS AVAILBLE ON ALL BRANDS
PRAISE PRODUCTS
SHOP NO: 17, J.D. TOWERS, J.D. NAGAR,
VIJAYAWADA, CELL : 99899 89083

# తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడుల పంట



**అ**భివృద్ధిలో రెండు రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని భావిస్తున్న వేళ.. రాజకీయ ఎత్తుల్లో భాగంగా..పెట్టుబడులు రాబట్టే విషయంలో మాత్రం తగ్గేదేలే అంటున్నారట ఇద్దరు సీఎంలు. దావోస్ వేదికగా జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ఇద్దరు ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ నెల 24 వరకు ఐదు రోజుల పాటు సదస్సు జరుగుతుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీం మూడు రోజుల పాటు ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొని రాష్ట్రానికి పెట్టుబడులపై డిస్కస్ చేసారు. అటు ఏపీ సీఎం చంద్రబాబు ఐదు రోజుల పాటు దావోస్‌లో పర్యటించి మూడు సెషన్లలో ప్రసంగించారు. ఇద్దరు ముఖ్యమంత్రులు రాష్ట్రాలకు పెట్టుబడులు రాబట్టేందుకు దావోస్ ఆర్థిక సదస్సును అన్ని విధాలుగా ఉపయోగించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు.

తన అనుభవ సారాన్నంతా ఒడబోసి.. దావోస్ వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు ఉనికిని చాటుకుంటున్నారు. తనేంటో ప్రూవ్ చేసుకుంటూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయ కంపెనీలతోపాటు ప్రవాస భారతీయ పారిశ్రామిక వేత్తలతో కూడా సమావేశమయ్యారు. జన్మభూమి కోసం తోడ్పడాలని ప్రవాసులను కోరారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం పర్యటన విజయవంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపింది ఏపీ ప్రభుత్వం.

దావోస్ పర్యటనలో వేర్వేరు రంగాలకు చెందిన దాదాపు 15 వాణిజ్య సంస్థల అధిపతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. దావోస్ పర్యటనలో స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్ఫ్ ఫిష్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. సీఐఐ ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చబోతున్నామన్నారు. సిస్కో, ఎల్జీ కెమ్, కార్ల్స్‌బెర్గ్ గ్రూప్, ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు, వెల్‌స్పన్ వెల్‌స్పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై చంద్రబాబు బృందం చర్చలు జరిపింది. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు.


ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో చర్చలు జరిపారు. ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందన్నారు.

దావోస్‌లో కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీకి త్వరలోనే గుడ్‌న్యూస్ వస్తుందన్నారు. విశాఖ లాంటి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని అలాగే విజయవాడ, తిరుపతిలోనూ సౌకర్యాలు ఉన్నాయన్నారు.

ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వెన్నుదన్నుగా ఉంటూ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహించారు. ఒకేరోజు హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో, WTCA గ్లోబల్ చైర్మన్ జాన్ డ్రూతో, WEF హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో, టెమాసెక్ హోల్డింగ్స్ ఇండియా హెడ్ రవి లాంబాతో వన్‌టువన్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు లోకేష్. ఆంధ్రప్రదేశ్‌లోని డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని, విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరారు.

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**

# విస్మృత గీతం



అసమ సంస్కృతీ సోత్కర్షల్ని
అణచివేతల అబద్ధ కథల్ని
పుక్కిటి పురాణాల దుర్గంధాల్ని
సంగమ సుఖాల కావ్యపసోపాల్ని
చీకటి భోషాణం తెరచి
ఆ తాటాకుల్ని తరచి – వైరుధ్యాల్ని మరచి
ఎందుకు పరిష్కరించావు? మహాశయా!
కొవ్వొత్తివై కరిగిపోతూ
అహర్నిశలూ రగిలి పోతూ
పండిత ప్రకాండులకు కాసుల సంతర్పణ చేస్తూ
భాషాంతరాలు తలకెత్తుకుంటూ
ఎందుకు వెంపర్లాడావు? బ్రౌనూ!
తాటాకుల్లోనే తగలబడాల్సిన చెత్తంతా
అక్షరాలు, అక్షరాలుగా కాగితంపై పరిచావా?

అవి మా మెదళ్ళలో చెదపురుగులై తొలుస్తున్నాయ్
ఏవో కాసిన్ని వెలుతురు వాక్యాలూ
వేమన సమీరాలు తప్ప! ఏముంది దిబ్బలో
ఇంత చేస్తే నిన్ను ఒక్కడైనా స్మరిస్తున్నాడా?
బూడిద రాసుకు నడిచే శవాలకు
సి.పి.బ్రౌన్ ఎక్కడ కనిపిస్తాడు?
అల్ప పరిధి సంస్కర్తలకు
ఆధిపత్య తాంబూలం కవులకు
కుహనా, విప్లవ వాదులకు
జయంతులు, వర్ధంతులంటూ
కుప్పిగంతులు వేసే హీన సంస్కార వర్గ కూటమి
ఏ పండుగ నాడైె తేనేం?
ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్‌ను, ఎలా గుర్తుంచుకుంటుంది!
తెల్లదొర! తెల్లదొర! ఇక్కడ నీదో విస్మృత గీతం
అంతా వ్యూహాత్మక శరాఘాతం!!

**డా॥కొండెపోగు.బి. డేవిడ్ లివింగ్‌స్టన్**
స్వర్ణదీపిక, డిసెంబర్ 2012


CRRD
కట్టుటకు పూనుకొందము రండి - నెహె 2:18
సంఘముల పున:నిర్మాణము ఉజ్జీవము మరియు అభివృద్ధి
( శాఖాతీత స్వచ్ఛంద సేవా సంస్థ - రిజిష్టర్డ్ ట్రస్ట్ నెం. 54/BK-IV/2014 ) Email: crrd.india@gmail.com
డో.నెం. 67-11-18, శ్రీరామ్ టవర్స్, జి 2 - శాండోజ్ హౌస్, దర్శిపేట, పటమట, విజయవాడ, కృష్ణ యన్.టి.ఆర్. జిల్లా, సెల్ నెం. +91-9490455519
" రక్షింపబడువారి పట్లను, నశించువారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయైయున్నాము." - 2 కొరింథీ 2:15
Reformation and Revival
సంస్కరణ & ఉజ్జీవం
SEMINAR- సదస్సు
యేసు క్రీస్తు సువార్త సేవ చేయుటకు ప్రార్థనాపూర్వక సమర్పణ కలిగిన క్రైస్తవ విశ్వాసులు, సంఘ కాపరులు, నాయకులకు మాత్రమే!
స్థలము : సిటీ లైట్ చర్చి, ఆనంద పేట, మచిలీపట్నం
తేది : 17-02-2025, ఉ. 10 : 00 నుండి 5: 00గం॥ల వరకు
ప్రసంగికులు / వక్తలు
డా. కె. జోబ్ సుదర్శన్, విజయవాడ
శ్రీ జి. నిరీక్షణరావు, ఖమ్మం
రెవ. యం. జాషువా, బంటుమిల్లి
పూర్తి వివరములకు, పేరునమోదుకై
శ్రీ దాసరి చార్లెస్, ఫోన్ : 9989347690 సంప్రదించండి
ప్రేమతో ఆహ్వానించువారు :
డా॥ ఉచ్చుల సత్యానందం, ఫోన్ : 9490455519



CRRD
కట్టుటకు పూనుకొందము రండి - నెహె 2:18
సంఘముల పున:నిర్మాణము ఉజ్జీవము మరియు అభివృద్ధి
( శాఖాతీత స్వచ్ఛంద సేవా సంస్థ - రిజిష్టర్డ్ ట్రస్ట్ నెం. 54/BK-IV/2014 ) Email: crrd.india@gmail.com
డో.నెం. 67-11-18, శ్రీరామ్ టవర్స్, జి 2 - శాండోజ్ హౌస్, దర్శిపేట, పటమట, విజయవాడ, కృష్ణ యన్.టి.ఆర్. జిల్లా, సెల్ నెం. +91-9490455519
" రక్షింపబడువారి పట్లను, నశించువారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయైయున్నాము." - 2 కొరింథీ 2:15
Reformation and Revival
సంస్కరణ & ఉజ్జీవం
SEMINAR- సదస్సు
యేసు క్రీస్తు సువార్త సేవ చేయుటకు ప్రార్థనాపూర్వక సమర్పణ కలిగిన క్రైస్తవ విశ్వాసులు, సంఘ కాపరులు, నాయకులకు మాత్రమే!
స్థలము : ఇమ్మానుయేల్ లూథరన్ చర్చి, యం.ఇ.పి. కాలనీ, విశాఖపట్నం
తేది : 20-02-2025, ఉ. 10 : 00 నుండి 5: 00గం॥ల వరకు
ప్రసంగికులు / వక్తలు
ప్రా. గంటెల ప్రకాష్, గుంటూరు
డా. కె. జోబ్ సుదర్శన్, విజయవాడ
శ్రీ జి. నిరీక్షణరావు, ఖమ్మం
పూర్తి వివరములకు, పేరునమోదుకై
రెవ. జి. శామ్యూల్ ప్రసాద్, ఫోన్ : 9848713960,
రెవ. బి.ఎ.ఎస్.ఎల్.కె. కుమార్ , ఫోన్ : 9490208986 సంప్రదించండి
ప్రేమతో ఆహ్వానించువారు :
డా॥ ఉచ్చుల సత్యానందం, ఫోన్ : 9490455519


సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి

# బిసి–సి చట్టబద్ధ క్రైస్తవుల కార్యాచరణ, చర్చా వేదిక

### త్వరలో... బిసి–సి చట్టబద్ధ మైనారిటీ క్రిస్టియన్ సంక్షేమం, హక్కుల కోసం భారి బహిరంగ సభకు ప్రార్థించండి

ఆంధ్ర ప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, గౌరవ రాహుల్ గాంధీ గారికి మరియు సోనియమ్మ గారికి మా విజ్ఞప్తి.

తెలంగాణ రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను చట్టబద్ధమైన బిసి–సి క్రైస్తవులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

ప్రజలు చర్చికి వెళ్లినంత మాత్రాన క్రైస్తవులు కాలేరు, చర్చికి వెళ్లే ప్రజలు కేవలం భక్తులుగా పిలవబడతారు. చట్టబద్ధంగా బిసి–సి క్రిస్టియన్ సర్టిఫికెట్‌లు కలిగిన వారు మాత్రమే క్రైస్తవులు అవుతారు. బిసి–సి లేకుండా క్రైస్తవ్యాన్ని తప్పుదోవపట్టిస్తున్న వారిపై ప్రభుత్వ చర్యలు తీసుకొని బిసి–సి క్రైస్తవులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతున్నాము.

1. ఈస్టర్ మరుసటి సోమవారం "గాస్పెల్ డే గాను/సువార్త దినం"ను మరియు "నవంబర్ 26 "క్రిస్టియన్ డే"ను ప్రత్యేక సెలవు దినం ప్రకటించాలని కోరుతున్నాము.
2. బిసి–సి లో యస్.సి.లతో పాటు యస్.టి., బిసి–ఎ.బి.డి.ఇ, ఒసి వారిని కూడా చేర్చి మా జనాభా ప్రతిపాదికన బిసి–సికి, 1% ఉన్న రిజర్వేషన్‌ను 10%కు రిజర్వేషన్ కేటాయించాలని కోరుతున్నాము.
3. చట్టబద్ధ క్రైస్తవులకు ఎలక్షన్‌లో బిసి–సి క్రైస్తవ ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించాలని, క్రైస్తవులైన బిసి–సిలకే క్రిస్టియన్ మైనార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలని మరియు నామినేటెడ్ (నామినేటెడ్ రాజ్యసభ ఎమ్మెల్సీ) పదవులు బిసి–సి క్రిస్టియన్ మైనారిటీ వారికే ప్రకటించాలని కోరుతున్నాము.
4. క్రైస్తవ్యాన్ని తప్పుదోవ పట్టించకుండా, ప్రభుత్వానికి – ప్రజలకు మధ్యవర్తిత్వం ఉండే విధంగా చట్టబద్ధ క్రైస్తవులు అయినా బిసి–సి వీరితో ఏర్పాటు చేసిన "ఆల్ ఇండియన్ క్రిస్టియన్ పర్సనల్ లా బోర్డ్"ను సుప్రీంకోర్టు మరియు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు




ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు

ఈ బోర్డ్‌ని రికగ్నైజ్ చేసి అన్ని క్రైస్తవ సమాజ కార్యక్రమాలు అండర్ బోర్డ్ కింద వచ్చేలా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

5. బిసి-సి చట్టబద్ధ క్రైస్తవులకు ప్రతి నియోజక వర్గంలో ఐదు ఎకరాలతో కూడిన సమాధుల స్థలం, క్రిస్టియన్ సెంటర్ భవనాలు, ప్రత్యేక క్రిస్టియన్ మైనారిటిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

6. బిసి-సి చట్టబద్ధ క్రైస్తవ ఇవాంజలీకల్స్ (సువార్తికులకు) మరియు పాస్టర్లకు నెలకు రూ. 10,000/- గౌరవ వేతనం ఇవ్వాలని, అన్ని చర్చిల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము..



P.V.YOHAN
WCCN : CSS
క్రైస్తవ సంక్షేమ సంఘం
Ph-9573339149,7981887054

7. యేసుక్రీస్తుని ఆరాధించే క్రైస్తవుల, విశ్వాసుల, అన్యుల సంక్షేమ అభివృద్ధి కోసం, అన్ని క్రైస్తవ సంఘాల మరమ్మత్తుల కోసం మరియు క్రైస్తవులను వ్యాపారస్తులుగా తయారు చేయడం కోసం "క్రిస్టియన్ పీపుల్ ఫండ్"కి 1000 కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

8. బిసి-సి క్రైస్తవులకు విదేశీ చదువుల కోసం ప్రభుత్వం ప్రకటించే 20లక్షల ఓవర్సీస్ స్కాలర్షిప్‌ను - 35 లక్షలు చేసి, అభ్యర్థుల సంఖ్య 25% శాతానికి పెంచాలని కోరుతున్నాము.

9. "క్రిస్టియన్ లా"ను రికగ్నైజ్ చేసే విధంగా అసెంబ్లీలో మరియు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి, క్రైస్తవ ప్రత్యేక కోర్టులు, జ్యూడిషియల్ అధికారంతో కూడిన ప్రత్యేక రక్షణ - ప్రాపర్టీస్ రక్షణ చట్టాలను కేటాయించే విధంగా బిసి-సి క్రైస్తవులకు, క్రీస్తు విశ్వాసులకు రక్షణ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం.

10. బిసి-సి మైనారిటీ క్రిస్టియన్ ప్రత్యేక కళాశాలలు మరియు యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

11. బిసి-సి క్రైస్తవుల FCRI accounts ని తిరిగి ఏలాంటి ఆంక్షలు లేకుండా పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

12. బిసి-సి క్రైస్తవులకు ఇశ్రాయేల్ యాత్ర కొరకై ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు కల్పించాలని కోరుతున్నాము.

13. బిసి-సి క్రిస్టియన్ మైనార్టీ కోటాను దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నము.

14. అన్ని పొలిటికల్ పార్టీలలో క్రిస్టియన్ సెల్ ఏర్పాటు చేసి అందులో బిసి-సి మైనారిటీ చట్టబద్ధ క్రైస్తవులకే అవకాశాలు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

15. అన్ని చర్చిలలో పాస్టర్స్‌గాని, చర్చి కమిటీలలో గాని, క్రిష్టియన్ నాయకులుగా ఉండే వారు ఎవరైనా గాని బిసి-సి లీగల్‌గా ఉండాలని లేదా వారికి All India Christian Personal Law board పర్మిషన్ సర్టిఫికెట్లు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

16. ప్రభుత్వాలు ఏర్పాటు చేసే అన్ని క్రిస్టియన్ కమిటీలలో చట్టబద్ధ బిసి-సి క్రైస్తవులను మాత్రమే కమిటీలో నియమించాలని డిమాండ్ చేస్తున్నాము.

17. చట్టబద్ధ బిసి-సి క్రైస్తవ మైనారిటీ పిల్లల చదువులకు స్కాలర్షిప్స్ మరియు కాలేజ్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

18. బిసి-సి చట్టబద్ధ క్రైస్తవుల పైన గాని, పాస్టర్స్ మరియు సువార్తికుల పైన గాని, బిసి-సి ల చర్చిల పైన గాని, ఎవరైనా దాడి చేస్తే వారిపైనా యస్.సి., యస్.టి. తరహాలో జుడిషియల్ అధికారంతో కూడిన అట్రాసిటీ కేసులు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

19. బిసి-సి చట్టబద్ధ క్రైస్తవులు సంఘాల నిర్మాణం కోసం ప్రతి (ప్రతి గ్రామంలో, ప్రతి మండలాల్లో, ప్రతి నియోజకవర్గల్లో, ప్రతి డివిజన్ పరిధిలో, ప్రతి జిల్లాలో, అన్ని రాష్ట్రాల్లో) చర్చి కట్టుకోవాడం కోసం 500 గజాల స్థలాన్ని ALL INDIAN CHRISTIAN PERSONAL LAW BOARD ద్వారా బిసి-సి క్రైస్తవులకు కేటాయించాలని మా విజ్ఞప్తి...

*

## ప్రార్థన

**ప్రభూ! నన్ను నీ శాంతికి సాధనంగా చేయి!**
**ఎక్కడ ద్వేషం ఉందో అక్కడ నన్ను ప్రేమను నాటని!**
**గాయం ఉన్న చోట క్షమని స్థాపించని!**
**సందేహం ఉన్నచోట నమ్మకాన్ని వెలుగించని!**
**నిస్పృహ ఉన్నచోట ఆశను వెలిగించని!**
**అంధకారం ఉన్న చోట జ్యోతిని రగిలించని!**
**దుఃఖం ఉన్నచోట సంతోషాన్ని నెలకొల్పని!**
**అని ఎవరు ప్రార్థిస్తారో వారి జీవితాల్లో**
**దేవుని మహా వెలుగు ఉంటుంది.**
**ఆమేన్!!**

**సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతావాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి**

# వలస కూలీల పిల్లల సేవలో – సోవర్స్ మినిస్ట్రీ

స్వర్ణదీపిక, విజయవాడ: క్రిస్మస్ వస్తుందంటే కుల మతాలకు అతీతంగా సందడి ప్రతిచోటా నెలకొంటుంది. కొన్ని కుటుంబాలలో మాత్రం ఆ సందడి చూడలేము. వలస కూలీల కుటుంబాల వారికి ఏ సంతోషం, ఏ పండుగ వారి దరికి చేరదు. రోడ్డు ప్రక్క మైదానాలలో చిన్న టెంట్ అదే వారి గుడిసె. ఈ రోజు ఇక్కడ. రేపు మరెక్కడో? ఇది వలస కూలీల నిరాశ్రయుల తంతు.

వారికీ కుటుంబాలు పిల్లలు ఉంటారు. కానీ వారి ఆనందం, వారి సంతోషం ఏ రోజుకారోజు. వారిని అడిగితే మేము సంతోషంగా ఉన్నాము అంటారు. వారి పిల్లలకు మురికి కాలువలే ఈత కొలనులు. చినిగిన బట్టలు చినిగిన బనియన్‌లు ఉంటే వారికి చాలు అదే సంతోషం, అదే ఆనందం. వారి స్వేచ్ఛా జీవితం వారికి మహదానందం.

వారి తల్లిదండ్రులకు రేపటి గురించి చింతలేదు. చావంటే భయం లేదు. ఏనాటికూడు ఆనాటికి చాలు అంటారు.



వీరి జీవితాల గురించి ఏ ప్రభుత్వాలకు ఏ నాయకులకు పట్టదు. కారణం వారికి ఓట్లు లేవు. వాళ్ళు నిరంతర సంచార జీవులు. ఇటీవల కొన్ని సంవత్సరాలుగా వలస కూలీ కుటుంబాల పిల్లలు ఎక్కడెక్కడ ఉంటున్నారో సర్వే చేసి వారికి ప్రతి క్రిస్మస్ పండుగ సందర్భంగా వారి పిల్లలకు బట్టలు, ఆట వస్తువులు, స్వీట్స్, భోజనం ఇస్తూ ఆట పాటలతో వారి ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్నారు. గతంలో విదేశీ విరాళాలు ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారానే నిర్వహణ జరిగేది.

కానీ, నేడు స్థానిక విరాళాల ద్వారా సేవలు అందించటం చాలా విశేషం. సోవర్స్ మినిస్ట్రీస్, విజయవాడ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి వీరి పిల్లలకే కాక, జాతీయ విపత్తుల సందర్భాలలోను అనేక రకాలైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న సోవర్స్ మినిస్ట్రీ సేవలు అభినందనీయం. ఇటువంటి ఆర్గనైజేషన్స్‌కు చేయూత నిచ్చి వారి సేవలు వినియోగించుకోవటం చాలా అవసరం. సోవర్స్ మినిస్ట్రీని దేవుడు ఆశీర్వాదించాలని ప్రార్థించండి.





సోవర్స్ మినిస్ట్రీ, విజయవాడ, డైరెక్టర్, రెవ. యస్. జయకుమార్ బాబు వారి బృందం వలస కూలీల పిల్లలకు విలువైన బట్టలు, క్రిస్మస్ గిఫ్ట్ బాక్సులను అందజేస్తున్న దృశ్యం

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**

# 50 యేళ్ళ క్రితం హెబ్రోనులో ఏం జరిగింది?

–యస్.సన్ని, కరీంనగర్





OFFICE OF THE District Registrar RED HILLS HYDERABAD.T.S.

GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT

From
Public Information Officer,
District Registrar,
Hyderabad

To
Sri Banothu Bhima @
Br.B.Barnabas

Letter No.1916/114-1971/Soc/2023; Dated.03-04-2023

**Sub**:- Societies Registration Act 2001- information requested under RTI Act – Furnishing of Information – Regarding.

**Ref**:- 1. Your RTI Application dated.21-03-2023
2. Your RTI Application dated.03-04-2023

*******

With reference to the subject and references cited above and based on the oral communication, the details are submitted as below:

1) The 'Society of Trustees of Indigenous Churches in India' registered vide Regd.No.114/1971 on Dt.22-02-1971. The details of the original governing body as filed in the records are given as below:
   - i) Bro.Bakht Singh, R/o. Hebron
   - ii) Bro.C.E.Dasan, R/o. Hebron
   - iii) Bro.K.N.Augustine, R/o. Hebron
   - iv) Bro.D.G.Dorairaj, R/o.41-B, Bansilalpet, Secunderabad
   - v) Bro.M.Aseervadam, R/o.41-B, Bansilalpet, Secunderabad
   - vi) Bro.V.S.Paul, R/o.1-1-535/A, Hyderabad-20
   - vii) Bro.G.V.Butt, R/o.3-5-597, Himayatnagar, Hyderabad-29
   - viii) Bro.C.D.Benjamin, R/o.S.C.Co.Ltd, Kothagudem

   The Society was amended on Dt.30-04-1980. However, no change in the governing body was filed by the society thereafter to till date as per the records.
2) It is to inform that after the scrutiny of the records, no cases in the Honorable Courts are pending between the original governing body as filed in the records and the District Registrar, Hyderabad.

   The amendment was incorporated as 9a(1) under Article 9 of the 'Society of Trustees of Indigenous Churches in India' on Dt.30-04-1980 under the heading 'PROPERTIES' including several properties of different regions. The certified copy of the same may be obtained at this office by paying Rs.1000/- through T-app Folio along with Non Judicial Stamp Paper of Rs.50/-.
3) The Society was last amended on Dt.30-04-1980. However, no change in the governing body was filed by the society thereafter to till date as per the records. It is understood from the records that there are serious legal disputes and several cases have been filed by the third parties and unrecorded people in various courts. This office cannot answer any question on the subject. This office will place all the records pertaining to above society for your examination on any working day and you are at liberty to examine them and draw your own conclusion in the matter.
4) Same as Point 1.

Yours faithfully,

PUBLIC INFORMATION OFFICER/
DISTRICT REGISTRAR
HYDERABAD

సహో. భక్త్ సింగ్ గారు అప్పటికి ఉన్న హెబ్రోను పరిచర్యలలో ప్రధానమైన పరిచర్య అయిన అంతర్జాతీయ సంఘ బాధ్యతలు నెరవేర్చటానికి, ఆయన పూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే, ఆయన ప్రత్యేక పిలుపుకు లోబడి, (ఎఫెసీ 4:13) ప్రకారము, పెద్దలను ఏర్పాటు చేసారు. 30 జనవరి 1983వ తేదీన నియమించిన పెద్దలకు రిజిష్టర్డ్ డాక్యుమెంట్ కూడా వారి చేతులకు అందించారు సహో. భక్త్ సింగ్ గారు.

• సహో.సి.ఇ.దాసన్, హెబ్రోన్, హైదరాబాద్ • సహో.కె.ఫిలిప్, జెహోవా-షమ్మా, మద్రాస్ • సహో.ఎస్.మార్టిన్, వైజాగ్ • సహో.లాజర్ సేన్, అహ్మదాబాద్ • సహో.అమృతరాజ్, బెంగుళూరు • సహో.టి.ఇ. కోషి, సైరక్యూస్, ఎన్. వై (యు.ఎస్.ఎ) గార్లకు నీతి నియమాలతో కూడిన బాధ్యతలు అప్పగించారు.

ఈ ఆరుగురు పెద్దలను 1983 ఫిబ్రవరి 24న, హెబ్రోన్, హైదరాబాద్‌లో, సహో. భక్త్ సింగ్ గారి చేతులు మీదుగా అభిషేకించారు. ఆ సందర్భములోనే మరి కొందరిని బాధ్యతలు వహించే నిమిత్తం ఏర్పాటు చేసుకొనే క్రమంలో జరిగిన తప్పిదాలే నేటికీ సేవకు శాపంగా మారింది. అప్పటి నుండియే సంఘములో సాతాను ప్రవేశించటానికి అనుమతి నిచ్చినట్లైనది. ఏర్పరచబడిన సహోదరులు పెద్దలు లేని సమయములో సహో. భక్త్ సింగ్ గారిని ఒప్పించి, హెబ్రోన్‌లో బాధ్యతవహించే సహోదరులు పెద్దలుగా ఉండుటకు నియమింప చేసుకున్నారు.

అప్పటి పెద్దల నియమాల సందర్భంగా సహో.బి.తిమోతిగారు ఎదుర్కొన్న విషయాలను తోటి సేవకులతో ఈ విధముగా తెలిపారు. "తర్జుమా చేయటానికి నేనెందుకు పిలువబడ్డానా అని భయానికి లోనయ్యాను. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను బలవంతంగా ఒప్పించి దైవభీతిలేని కొందరు స్వార్థపరులకు బాధ్యతలు అప్పగించారు. నాటి నుండి నేటి వరకు అపవాది హెబ్రోను సంస్థలో తిష్టవేశాడు.

దైవదాసుని ఆరోగ్యము కూడా సన్నగిల్లుతున్న కారణాన ఏమియూ చేయలేని పరిస్థితుల్లో మిన్నకుండిపోయారు. గత్యంతరంలేని ఈ పరిస్థితుల్లో ఏర్పరచబడిన సహూదరులు హెబ్రోనులో సేవకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యకలాపాలు అన్ని విషయాల్లో మిన్నకుండి పోయారు. అప్పటి నుండి వారు బాధ్యత వహిస్తున్న సంఘాలకు మాత్రమే పరిమితమయ్యారు.

సహో. మార్టిన్ గారు ఉన్న ఉత్తర కోస్తా 5 జిల్లాలలో మాత్రమే అన్ని సంఘాలలో పెద్దలను, పరిచారకులను నియమించటం జరిగింది. సంఘములలో అత్యధిక భాగము, చివరగా దైవ దాసుడు సహో. భక్త్ సింగ్ గారు చేయాలనుకున్న క్రొత్త నిబంధన సంఘ నియమావళిలో చివరి అంకమైన పెద్దలు, పరిచారకుల నియామకం గురించి ఇచ్చిన పిలుపును గమనించడంలో విఫలమయ్యారు. ఏర్పరచబడిన సహూదరులకు ప్రతిగా వచ్చిన హెబ్రోను పెద్దలను మాదిరిగా తీసుకొని, సంఘ ఖర్చులు, పద్దులు నిమిత్తము, ప్రభుత్వము కొరకు పెట్టుకున్న బాడీలో సభ్యులుగా చేరి, వీరు మాత్రమే బాధ్యత గల పెద్దలమనే భావనతో కొనసాగుచున్నారు. సంఘము లోనికి లోకమును తీసుకొచ్చేశారు. కొన్ని సంఘాలలో హెబ్రోను సంస్థకు సంబంధములేని అన్యులను నాయకులుగా ఎన్నుకొన్నారు.

ప్రస్తుతము, ముందున్న ముఖ్య నాయకులు తమను తాము తగ్గించుకొని, సమాధానపడి, ఏకమనస్సు, ఏకాత్మతో, ఏకీభవించి, అన్ని స్థానిక సంఘములకు వారి విశ్వాస్యతను, సమైక్యతను అనుభవపూర్వకంగా చూపించవలెను. దేవుని ఏర్పాటులో "ఏర్పరచబడిన సహోదరులుగా" దీనదాసుడు సహో. భక్త్ సింగ్ గారు 30 జనవరి 1983వ తేదీన ఇచ్చిన పిలుపు మేరకు, ప్రస్తుతము ఆయన ఏర్పాటులో వున్నవారు, లేఖనాను సారంగా అంతర్జాతీయ సంఘ బాధ్యతలు వహించగలరు. వీరిచే "ఏర్పరచబడిన సహోదరులుగా" క్రొత్త నిబంధన సంఘములో ఉన్నపెద్దలు, పరిచారకుల వ్యవస్థను దైవ చిత్తానుసారంగా పునర్నిర్మించి, ఆయన శరీరమునకు సేవ చేస్తున్నామనే గ్రహింపుతో, గాడి తప్పిన సంఘ వ్యవస్థను తిరిగి నెలకొల్పబడినట్లైతే ఆమహిమంతా నేరుగా దేవునికే చెల్లును. ఇదే మన దేవుడు కోరుకొనే సమాజము. ఇటువంటి జీవముగల సంఘమును బట్టి ఆయనకే స్తుతి,మహిమ కలుగును గాక! ఆమెన్.

సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి

# హైదరాబాద్‌లో మళ్ళీ మొదలైన హెబ్రోన్ రచ్చ

ప్రపంచ ప్రఖ్యాత దైవజనులు బ్రదర్ భక్త సింగ్ గారి పరిచర్య మొత్తం రోడ్డుకీడ్చేసారు. ఎవరు చేసారు? అన్నది కాదు ఇక్కడి ప్రశ్న? ప్రజల దృష్టిలోను, ప్రభుత్వం దృష్టిలోను, రాజకీయనాయకుల దృష్టిలోను, ఇతర క్రైస్తవ సంఘాల దృష్టిలోను క్రైస్తవ పరిచర్య చులకనదై పోయింది. దరిమిలా మొత్తం క్రైస్తవ పరిచర్యే సిగ్గుచేటైన మాదిరిగా తయారైంది. ఇంటా బయటా క్రైస్తవులు, క్రైస్తవేతరులు చర్చించుకుంటున్నారు. దేవుని సేవ పేరుతో క్రైస్తవ సంఘాన్ని దొంగల గుహగా మార్చేసారు. దీన్ని ఆసరా చేసుకొని కొందరు రాజకీయ నాయకులు హెబ్రోను ఆస్తులను కొల్లగొట్ట చూస్తున్నారు. ప్రభువే మళ్ళీ కొరడాతో వస్తే ఎంత బాగుండు. అంటూ విశ్వాసుల నోట వినబడటం ఎంత సిగ్గుచేటు?

## హెబ్రోను చర్చి వద్ద ఉద్రిక్తత

చిక్కడపల్లి, జనవరి 23: ప్రఖ్యాతి గాంచిన హెబ్రోన్ చర్చిలో గురువారం సాయంత్రం మారోసారి ఉద్రిక్తత నెలకొన్నది. హెబ్రోన్ చర్చి సొసైటీ అధికార ప్రతినిధి రాగి పీటరాచారి తన అనుచర వర్గంతో చర్చి లోపలికి రావడంతో ఉద్రిక్తత నెలకొన్నది. రాగి పీటరాచారి వర్గం చర్చిలో ఉన్న వారిని బయటకు పంపించి చర్చి ప్రధాన గేటుకు తాళం వేసి లోపలనే ఉన్నారు. చర్చికి సంబంధించిన మారో గ్రూపు చర్చి బయట పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకున్నది. కొద్ది కాలంగా సద్దుమణిగిన ఆధిపత్య పోరు మరోసారి నెలకొన్నది. ఏసీపీ రమేశ్, చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని గుంపులుగా ఉన్న వారిని చెదరగొట్టారు. ఇరు గ్రూపుల మధ్య గొడవలు కాకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ పీటార చారిని గేటు తీయాలని కోరినా తీయబోనని మొండికేశాడు. న్యాయస్థానం తమకు అనుకూలంగా ఉందని చర్చి నిర్వహణ తమకు చెల్లుతుందన్నారు.




హెబ్రోను చర్చి వద్ద భారీగా పోలీసులు

### చిక్కడపల్లి పీఎస్ లో చర్చలు..

దాదాపు 5 గంటల అనంతరం పీటారచారితో పాటు మరో గ్రూప్ సభ్యులు చర్చలకు అంగీకరించారు. చిక్కడపల్లి పీఎస్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ సమక్షంలో చర్చలు జరిగుతున్నాయి. ఎమ్మెల్సీ మల్లన్న, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన చైర్మన దీపక్ జాన్ తదితరలు చర్చలో పాల్గొన్నారు.



చర్చలు జరుపుతున్న దృశ్యం

## హెబ్రోను చర్చి ప్రాముఖ్యతను కాపాడుతాం

చిక్కడపల్లి,జనవరి25 : ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమైన గోల్కొండ క్రాస్ రోడ్‌లోని హెబ్రోను చర్చిలో వివాదాలకు అవకాశం లేకుండా సొసైటీ, ట్రస్ట్ సభ్యులంతా ఏకతాటిపై ముందుకు సాగాలని నిర్ణయించినట్లు సొసైటీ చైర్మన్ జాన్ సుందరం, ట్రస్ట్ వైస్ చైర్మన్ ఇమ్మనుయిల్ తెలిపారు. శనివారం గోల్కొండ క్రాస్ రోడ్స్‌లోని గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోను చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత గల హెబ్రోను చర్చికి దేశ వ్యాప్తంగా అనుబంధ చర్చిలు ఉన్నాయని, ప్రధాన కేంద్రంగా గోల్కొండ చర్చి కొనసాగుతుందని, లోకల్ చర్చి కాదని స్పష్టం చేశారు. చర్చి యొక్క ప్రాముఖ్యతను కాపాడేందుకు సొసైటీ ట్రస్టులకు 20 సంవత్సరాలుగా ఉన్న వక్కన పెట్టి రాజీ పడి చర్చి నిర్వహణ బాధ్యతలు చేపడుతున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు స్థానికంగా ఉన్నవారిని ఉసిగొలిపి తమను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. తమ, తమ సభ్యుల పై అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమకు తగిన రక్షణ కల్పించాలని కోరారు.



మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ జాన్ సుందరం, ట్రస్ట్ వైస్ చైర్మన్ ఇమ్మానుయిల్

# రాజకీయ జోక్యం తగదు

–జెరూషలేం మత్తయ్య



హిమాయత్ నగర్‌లోని 'హెబ్రోన్ చర్చి వ్యవహారంలో రాజకీయ జోక్యం తగదు' క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య అన్నారు. ఆదివారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మత్తయ్య మాట్లాడుతూ హెబ్రోన్ చర్చి ప్రపంచ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక చర్చిలు కలిగి ఉండి సువార్త ప్రకటనే లక్ష్యంగా, దేవుడి యందు భయభక్తులతో పని చేస్తున్న ఇండిపెండెంట్ ఏకైక క్రైస్తవ డినామినేషన్ గోల్కొండ హెబ్రోన్ చర్చిలో ట్రస్ట్, సొసైటీ గ్రూపుల మధ్య అంతర్గతంగా ఉన్న వివాదాలను సాకుగా తీసుకుని, గత కొన్నేళ్లుగా మాజీ ఎమ్మెల్సీ దర్పల్లి రాజేశ్వరరావు చర్చిని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. మొదట సొసైటీకి అనుకూలంగా కోర్టు తీర్పులు ఇప్పిస్తానని గత బీఆర్ఎస్ సీఎం కేసీఆర్ లాబీయింగ్ చేస్తా నని వీరాచారి వద్ద లక్షలాది రూపాయల హైబ్రోన్ పేద, దళిత క్రైస్తవ విశ్వాసులు చర్చి కానుకలు రాజేశ్వరరావు దోచుకొని, తిరిగి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ పేర్లు చెప్పి ట్రస్ట్ వారి వద్ద దోచుకుంటున్నారని ఆరోపించారు.

అయితే అనుకోని విధంగా నేడు కోర్టు ద్వారా అధికారిక గుర్తింపు పొందిన రెండు వర్గాలు ఏకం కావడంతో దిక్కు తోచక రాజేశ్వరరావు కొందరి చిల్లర రౌడీలను వెంట బెట్టుకొని, బీజేపీ అనుకూల రూబెన్, పీటర్లు బీజేపీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ తదితరులతో డీసీపీ, ఏసీపీలకు ఫోన్లు చేయించుకుని, మోహన్ బాబు, బాబురావు అనే డూప్లికేట్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులను అడ్డం పెట్టుకొని హెబ్రోన్ చర్చిలో తన దోపిడీ కొనసాగించాలని కుట్రలు చేస్తున్నా రన్నారు. కావున ప్రభుత్వం, పోలీస్, రెవెన్యూ, మైనారిటీ శాఖలు ఇకపై హెబ్రోన్ చర్చిలో లోకల్, పొలిటికల్ పేరు తో రాజకీయం చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవల సోమాజిగూడలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన హెబ్రోన్ చర్చికి సంబంధం లేని దొంగల ముఠా వారిపై డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ట్రస్ట్, సొసైటీ కమిటీ ప్రతినిధులు పరస్పర కోర్టు కేసులు, అడ్వకేట్ ఫీజులు, పోలీసులకు లంచాలు కని దేవుడి డబ్బులు వృధా చేయకుండా హెబ్రోన్ చర్చి అభివృద్ధి, సువార్త పరిచర్య, సేవకుల సంక్షేమం, చర్చిల విస్తరణకు కృషి చేయాలని ఆయన సూచించారు. (నవతెలంగాణా సౌజన్యంతో...)

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**

# హిందూత్వ మతోన్మాద బీభత్సం

/ 'దేశాభిమాని' సంపాదకీయం / ప్రజాశక్తి సౌజన్యంతో...



ప్రభుత్వాలు తమకది వర్తించదని దురహంకార పూరితంగా పేర్కొన్నాయి. వివిధ మతాల పండుగలు/సువార్త కూడికల్లో తరచూ గొడవలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మైనారిటీ వర్గానికి చెందినవారు తరచూ కేసుల్లో చిక్కుకుని జైళ్ల పాలవుతున్నారు. దేశద్రోహ నేరం కింద బెయిల్ కూడా రాకుండా కారాగారాల్లో ఉంచుతున్నారు. వివాదాల ముసుగులో ప్రజలను చంపడమే కాకుండా, భారీ నష్టం కలిగించడం, మానని గాయాలను చేయడం ద్వారా విశ్వాసుల మధ్య శతృత్వం సృష్టించడం సంఘ పరివార్ వ్యూహం. ప్రజలను విభజించి తమ రాజకీయ అధికారాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా మత రాజ్య స్థాపనకు మార్గాన్ని సులభతరం చేసేందుకది ప్రయత్నిస్తోంది. గోహత్య నిషేధం, ఏకరూప పౌరస్మృతి, ఒకే దేశం ఒకే ఎన్నికలు వంటి బిజెపి ప్రభుత్వాల పథకాలన్నీ ఇందుకు సిద్ధం అవుతున్నాయి.

**భా**రత రాజ్యాంగం 76వ వార్షికోత్సవం జరుపుకుంటున్న తరుణంలో సైతం రాజ్యాంగం కల్పించిన ఐక్యత, లౌకికవాదం ఎంతకాలం కొనసాగుతాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. భారత్‌ను హిందూ దేశంగా మార్చేందుకు కేంద్ర పాలకులు ఉద్దేశ పూర్వకంగా వేస్తున్న ఎత్తుగడలే ఆ ఆందోళనకు కారణం. మతం, కులాల ప్రాతిపదికన ప్రజలను విభజించి మత కల్లోలాలు సృష్టించేందుకు సంఘ్ పరివార్ శక్తులు నిరంతరం ప్రయత్నిస్తున్నాయి.

భిన్న మతాల వారు సోదరభావంతో మెలగాల్సిన దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ఎత్తుగడ సాగుతున్నట్లు గత కొద్ది రోజులుగా వెలువడుతున్న గణాంకాలు తెలియజేస్తున్నాయి.

దేశంలోని అనేక ప్రాంతాల్లో హిందుత్వ మతోన్మాద మంటలు రోజురోజుకు రగులుతున్నాయి. అమాయక ప్రజలను సజీవ దహనం చేస్తున్నారు. నిలువునా మనుషులను నరికివేస్తున్నారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత హిందుత్వ మతోన్మాదం పెరిగింది. 2002లో గుజరాత్ మారణహోమం మరో దిశగా చెప్పుకోవచ్చు. వీటన్నింటి కొనసాగింపుగా మత ఘర్షణలు పెరిగిపోయాయి.

మైనారిటీలను లేకుండా చేసి ఆధిపత్యాన్ని నెలకొల్పాలన్న సంఘ్ పరివార్ ఎజెండా అమలులో భాగమే ఈ విద్వేషాలు. బిజెపి ప్రభుత్వాలే నేరుగా మత కల్లోలాలకు నాయకత్వం వహించడం కూడా నేటి తాజా ధోరణి. ఉత్తరాది రాష్ట్రాల్లో మైనారిటీల ప్రార్థనా స్థలాలు, ఇళ్లు, ఇతర సంస్థలను కూల్చివేయడానికి బుల్డోజర్లను ఉపయోగిస్తున్నారు. బుల్డోజర్ రాజ్‌కు స్వస్తి పలకాలని సుప్రీంకోర్టు చెప్పినా... బిజెపి

ముస్లింలు, క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని అల్లర్లు జరుగుతున్నాయి. రాజకీయ, పరిపాలనా నాయకత్వం వెంటనే జోక్యం చేసుకోకపోతే, క్రైస్తవుల ఉనికి ప్రమాదంలో పడుతుందని 'యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్' (యు.సి.ఎఫ్) ఇటీవల విడుదల చేసిన నివేదిక పేర్కొంది. పెరుగుతున్న దాడుల ఆధారంగా యు.సి.ఎఫ్ దీనిని రూపొందించింది.

దేశంలో మతవాదులకు చోటు కల్పించని ఏకైక రాష్ట్రం కేరళ అని 'సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం' (సి.ఎస్.ఎస్.ఎస్) నివేదిక నొక్కి చెప్పింది. వామపక్షాలు పాలించడం, సమాజంలో వామపక్ష భావజాలమే పైచేయి కావడం వల్ల కేరళలో మతవాదులు వేళ్లూనుకోలేకపోతున్నారు. మనుస్మృతి ఆధారంగా హిందుత్వ రాష్ట్రాన్ని స్థాపించేందుకుగాను కేంద్ర పాలకులు వేస్తున్న ఎత్తుగడలను ఎదుర్కోవడానికి భారత రాజకీయాల్లో లౌకికవాద ఆలోచన బలపడాలి. వామపక్షాలు బలోపేతం కావడమే అందుకు ఏకైక మార్గం.

**ఎవరి మీద ప్రతీకారం తీర్చుకోవాలని కోరుకోకు**
**ఒకవేళ ప్రతీకారం తీర్చుకోవాలంటే మొదట**
**నీ మీద నీవే ప్రతీకారం తీర్చుకో**

**సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి**

# కార్మాన్ తెలుగు క్రైస్తవ సంఘం-దుబాయ్
# అత్యంత వైభవంగా జరిగిన గోల్డెన్ జూబ్లి సెలబ్రేషన్స్





స్వర్ణదీపిక, విజయవాడ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యు.ఎ.ఇ.)లో గత 50 సంవత్సరాల క్రితం దుబాయ్‌లో ప్రారంభించబడిన తెలుగు సంఘం కార్మాన్ తెలుగు క్రైస్తవ సంఘం. నేటికీ శాఖోప శాఖలుగా విస్తరించి ఇప్పటికీ విస్తరిస్తూనే ఉంది. 50 సం॥ల ముగింపు సందర్భంగా గోల్డెన్ జూబ్లీని అత్యంత వైభవంగా దేవునికి మహిమకరంగా జరుపుకుంది. ఈ 50వ గోల్డెన్ ముగింపు ఉత్సవ కూడికలో రెవ. రాజశేఖర్ గారు ఇండియా నుండి ప్రత్యేక ఆహ్వానం పొందుకొని దైవ వర్తమానం అందించారు. ఈ కూడికకు స్థానిక సంఘకాపరి గంటి యోసేపు అధ్యక్షత వహించగా బ్రదర్ రాపాక గంగాజలం క్వయర్ టీమ్‌గా వ్యవహరించారు. రాపాక సుమన్, పాస్టర్ విజయ్ కుమార్‌లు సంగీత సారధ్యం వహించారు.

మన భారతదేశంలోని తెలుగువారు పనుల నిమిత్తం వెళ్ళారు. యు.ఎ.ఇ. దేశాలలో స్థిరపడి అక్కడే నివాసముంటున్న తెలుగువారు లక్షలాదిగా ఉన్నారు. వారు దేవున్ని ఆరాధించుకొనే క్రమంలో సంఘాలు ఏర్పరచుకున్నారు. వాటిలో మొదటిది దుబాయ్ కార్మాన్ తెలుగు సంఘము. దాని నుండే శాఖోపశాఖలుగా విస్తరించిన పిదప నేటికి గల్ఫ్ ప్రాంతాలలో అనేక తెలుగు సంఘాలు ఏర్పాటయ్యాయి.

1973 సం॥ కొందరు సహోదరుల దైవప్రేరణతో ప్రభువును ఆరాధించాలని ఆలోచన చేసారు. ఆ ఆలోచనే ఈ కార్మాన్ సంఘము 1975లో దుబాయి నందు కర్మాన్ అనే ప్రాంతములో ఆల్ అహ్మదియా క్యాంపు నందు మొట్టమొదటిగా క్రైస్తవ సంఘం ప్రారంభించడం జరిగింది.

తదనంతర కాలంలో సంఘాభివృద్ధి భాగంగా మరో సంఘం "హోలీ ట్రినిటి చర్చి" స్థాపించడం జరిగింది. అక్కడ నుండి యు.ఎ.ఇ. ప్రాంతాలలో అనేక ఆంధ్ర క్రైస్తవ సంఘాలు స్థాపించడం జరిగింది. కార్మాన్ తెలుగు సంఘాన్ని యు.ఎ.ఇ.లో తల్లి సంఘంగా వర్ధిల్లింది. ఇక్కడ నుండి ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాలకు జాతీయ విపత్తుల సందర్భాలలో విరాళాలు సేకరించి పంపించటం జరుగుతుంది. అనేక మంది ఆంధ్రా, తెలంగాణ ప్రాంతముల దైవజనులను ఆహ్వానించి సువార్త సేవలో వారికి ప్రధాన భూమికను ఇచ్చి ప్రత్యేక అతిధులుగా గుర్తించి ఎంతగానో గౌరవించే కార్మాన్ తెలుగు సంఘం దుబాయ్ వారి సేవలు దేవునికి ఎంతో మహిమను, కీర్తిని తెస్తున్నాయి. రానున్న రోజులలో మరిన్ని సేవాకార్యక్రమములు నూతన సంఘ స్థాపనలు, అనేక ఆత్మలను సంపాదించాలని, డా॥ పాలపర్తి శేఖర్ కోరుతున్నారు.

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**

# భిన్నత్వంలో ఏకత్వం

– శ్రీమతి జీవన్ బర్నబాస్ సజ్జా



♦ మన రెండు చేతులు సమానంగ పనిచేయవు; చేతి వ్రేళ్ళు అన్ని సమానంగా వుండవు; కాని వ్రేళ్ళన్ని కలిస్తే గుప్పిలి అవుతుంది. సమైక్యత సదా వాంఛనీయం. మనుష్యులందరూ – ఐక్యంగా వుంటే ఆనందం.

**ఆ**ది మానవులైన ఆదాము హవ్వల నిర్మాణానంతరం సకల సృష్టికి ఆధారభూతుడైన దేవుడు వారిరువురు ఏక వ్యక్తిత్వం కలిగినవారై యుందురని సెలవిస్తూ వారిని ఆశీర్వదించాడు. ఆ ఆశీర్వాదము ఆయన ఇచ్చిన వేలాది ఆశీర్వాదాల్లో మొదటిది మాత్రమే కాదు, మేటిది కూడ. కేవలం భార్యభర్తల మధ్యే కాదు ఈ ఏకత్వం, కుటుంబ సభ్యులందరి మధ్యను యుండాలన్నదే దేవుని కోరిక. అంతే కాదు, సార్వత్రిక సంఘాన్ని కూడా ఒక శరీరంగా పోల్చి, క్రీస్తు శిరసై యుండగా, శరీరంలోని అవయవములైయున్న మనము కూడా ఆ అవయవములవోలె ఒకదానతో ఒకటి కలుపబడి ఐక్యత కలిగి యుండాలన్నదే దేవుని నిర్ణయం. ఈ దైవ ప్రణాళికను మనమందర మెంతగా పాటిస్తున్నాం?

నేటి కుటుంబాల్లో ఏకత్వ లోపం స్పష్టంగా కన్పిస్తూంది. భార్యభర్తల మధ్య ఏకత్వం, అత్తాకోడళ్ళ మధ్య ఏకత్వం, మామ అల్లుళ్ళ మధ్య ఏకత్వం, చివరికి ఒకే రక్తాన్ని పంచుకొని పుట్టిన అక్కాచెల్లెంద్ర మధ్య, అన్నాదమ్ముల మధ్య కూడ ఏకత్వం లోపిస్తూంది.

పరిశుద్ధ గ్రంథములోని ఒక కుటుంబాన్ని పరిశీలన చేద్దాం. యూదా బెత్లెహేము నుండి ఎలీమెలెకు, అతని భార్య నయోమి, వారి ఇద్దరు కుమారులు మహ్లోను, కిల్యోను వారి దేశంలో కరవు కలుగగా మోయాబు దేశానికి వెళ్ళి కాపురమున్నారు. నయోమి భర్త ఎలీమెలెకు చనిపోయిన తరువాత ఆమె ఇద్దరు కుమారులు మోయాబు స్త్రీలైన రూతు, ఓర్పాలను పెండ్లి చేసుకొన్నారు. పది సంవత్సరముల అనంతరం వారిరువురు కూడ చనిపోయారు. తిరిగి యూదా దేశమందు సమృద్ధి యున్నదని విన్న నయోమి తిరిగి తన దేశానికి వెళ్ళనుద్దేశించి ప్రయాణమవగా రూతు, ఓర్పాలు కూడా ప్రయాణమైరి. ఈ కోడంద్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తిరిగి వారి తల్లుల ఇండ్లకు వెళ్ళవలసినందిగా నయోమి కోరగా ఓర్పా అత్తను ముద్దుపెట్టుకొని అక్కడ నుండి వెళ్ళిపోగా, రూతు ససేమిరా వెళ్ళనని పట్టుబట్టి ఒక తీర్మానంలోకి వచ్చింది. "నీవు వెళ్ళు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించు చోటుననే నేను నివసించెదను. నీ జనమే నా జనము – నీ దేవుడే నా దేవుడు...".

ఇట్టి తీర్మానంతో గుండె నిండుగా కన్నీటిని గూడు కట్టుకొని అత్తాకోడళ్ళు బెత్లెహేము వచ్చారు. వచ్చినది మొదలు వీరిరువురు ఒకరి కొరకు మరొకరన్నట్లు ఆలోచనలు కలిగియున్నారు. అత్తను పోషించాలన్న తపన కోడలిదైతే, కోడలు భవిష్యత్తుకు మంచి ప్రణాళికను ఏర్పాటు చేయాలన్నది అత్తగారి తాపత్రయం. అందుకే రూతుకు బోయజు అనే ధనికునితో వివాహపు ఏర్పాట్లు జరిగాయి. అనంతరం ఓబెదుకు జన్మనిచ్చింది వీరు యేసుక్రీస్తు వంశావళి లోనివారు.

**రూతు – నయోమిలోని భిన్నత్వం :**

1. **నాగరికత :** నయోమి ఇశ్రాయేలు దేశ సంస్కృతికి అలవాటు పడిన వ్యక్తి రూతు శపితమైన మోయాబు వాతావరణమునకు అలవాటు పడినవ్యక్తి
2. **కన్నవారింటి కుటుంబవ్యవస్థ :** ఒకే ప్రాంతం ఒకే వర్ణానికి చెందిన కుటుంబాల్లోనే రకరకాల తీరుతెన్నులు కన్పిస్తున్నాయి. ఇక వేర్వేరు దేశాలు, వేర్వేరు సంస్కృతి గల దేశాల్లో పుట్టి, పెరిగిన వారి మధ్య భిన్నత్వం ఉండక తప్పదు.

**సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి**

3. **వయస్సు :** నయోమి – అత్త, రూతు – కోడలు. వీరిమధ్య వయస్సులో చాలా వ్యత్యాసముంటుంది.

4. **అత్తాకోడలు :** కుటుంబంలో వీరి పాత్ర, స్థానం, పనులు వీటన్నిటిలోను భిన్నత్వముంటుంది. రూతు – నయోమి స్థితిగతులను పరిశీలించి ఒక్కమాటలో చెప్పాలంటే ఉత్తర దక్షిణ ధృవాలనవచ్చు.

**రూతు – నయోమిలోని ఏకత్వం :**

1. **మరణాంధకార కన్నీటి లోయల్లో కలిసి పయనించారు:** పుత్రశోకంతో నయోమి, జీవిత భాగస్వామి శాశ్వత యెడబాటుతో దుఃఖసాగరాన మునిగియున్న రూతు ఎవరిదారి వారు చూచూకొనక కలసి దుఃఖాన్ని భరించారు.
2. **ఒకరినొకరు ప్రేమ బంధంతో పెనవేయబడ్డారు:** వ్యక్తిగత భవిష్యత్తు క్షేమాభివృద్ధికైన ఆలోచనలే లేవు. ఒకరినొకరు హత్తుకుని జీవించారు.
3. **దైవరాధన విషయంలో సహితం ఏకత్వం కోరుతూ చేసిన సమర్పణ:** నీ దేవుడే నా దేవుడు.

**ప్రత్యేకతలు:**

1. ఒకరికొకరు అంకితమయ్యే విధానంలో స్థిరబంధాన్ని కలిగి యున్నారు.
2. ఒకరు మరొకరి నిమిత్తం మంచినే అందించాలనే తపన కలిగినవారు.
3. దేవుని యందు విశ్వాస బంధంలో సహితం కలిసియున్నారు.

**ఫలితములు:**

1. శాపము ఆశీర్వాదమునకు మార్చబడింది. (మోయాబీయులు శాపగ్రస్తులు)
2. కరవు సమృద్ధికి మార్చబడింది.
3. దుఃఖము ఆనందంగా మారింది.
4. లోట్లు భర్తీ చేయబడ్డాయి. (కొరవైన ఆదరణ, ఆధారం, తిరిగి లభ్యమయ్యాయి).
5. క్రీస్తు వంశ వృక్షంలో స్థానం దొరికింది, ఘనత లభించింది.

**పాఠం:**

♦ మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భిన్నమైనా మనమనస్సులు ఏకమైనపుడు కుటుంబాలు ఆశీర్వాదమును పొందుతాయి.

♦ భిన్నత్వంలో ఏకత్వం – నికృష్ట, నిరాశ, నిరాదరణలకు స్వస్థి పలుకుతుంది.

♦ భిన్నత్వంలో ఏకత్వం – శారీరక, మానసిక, ఆత్మీయ క్షేమాభివృద్ధికి మూలం.

♦ వేర్వేరు కుటుంబాలకు చెందినవారమైనా యేసుక్రీస్తు సంఘమందలి సభ్యులముగా ఒకరికి మరొకరము కష్టాల్ని, కన్నీటిని, కృంగుదలను ఏకమనస్సుతో పంచు కొంటూ, ఆదరిస్తూ, ప్రోత్సహిస్తూ, ప్రార్థిస్తుంటే సంఘాలు తప్పక అభివృద్ధి చెందుతాయి. సంఘాభివృద్ధిలో అపవాదివేసే అవరోధాల్ని అవలీలగా అధిగమించగలం. లేనిచో మనమే అవరోధాలుగా నిలిచే ప్రమాదముంది.

**ఆలోచన:**

నయోమి ద్వారా రూతు నిజమైన దేవునిని రుచి చూచింది. దేవుడే కేంద్ర స్థానంగా వారి మధ్యనున్నాడు. రూతు విషయంలో దైవిక స్పర్శకు, ఆయన యందలి ఆనందాన్ని అనుభవించుటకు నయోమి కారకురాలైంది. ఎంత వరకు దైవికమైన నీ ఆలోచనలు, నీ విధానాలు నీ భర్తపైన, నీ కుటుంబ సభ్యులపైన ప్రభావం చూపుతున్నాయి? నీ మాటలు నీ చేతలు నీ కుటుంబ సభ్యులకు నీకు మధ్యనున్న బంధాన్ని పటిష్టం చేస్తున్నాయా? లేక నీ స్థానమేమిటి? అత్తా కోడళ్ళూ, అక్కా చెల్లెండ్రూ మీ ఆలోచనలేమిటి? వారంతే కలవరూ అంటున్నారా? దైవసాన్నిధ్యంలో, సదవగాహనతో ఇతరులతో మనకున్న ప్రేమ బంధాన్ని త్రెంచుకోక పెంచుకొంటూ కుటుంబాల ఐక్యత, ఆశీర్వాదములకై ప్రార్థిద్దామా? దేవుని సామ్రాజ్య విస్తరణకు దోహద పడదామా? మరి భిన్నత్వంలో ఏకత్వం అవుదామా? రోమా 12 అధ్యాయం ధ్యానించండి.



ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైక్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు

# NIREL DIGITALS

ONE STOP FOR ALL PRINTING NEEDS

## Available Sizes

A4 | A3 | 12x18 | 13x19 | 13x30 | 13x40



- Art Card
- Matt Card
- Maplitho Paper
- Art Paper
- Bond Paper
- Sticker

## Our Services

- Digital Printing
- Thermal Lamination
- Programme Cutting
- Any Shape Cutting
- Embossed Spot UV
- Creasing/Perforation
- Pinning/Perfect Binding
- Spiral/ Thermal Binding
- Round Carner Cutting

## SPECIALIZED MEDIA

- PVC Sticker
- Transparent Sticker
- Gateway Film
- OHP Film
- Texure Card
- Kent Ivory Metalic
- Natural Evolution
- Trump Card 125 / 185 Microns

nireldigitals@gmail.com ✆ : 9849498797

G1, HAL Raghavendra Colony, Quthbullapur Main Rd, Suchitra,
Secunderabad, Telangana 500055

# 80వ పడిలోను ప్రభువు పరిచర్యకై తపన

దేవుడిచ్చే వరాలు పలురకాలు. ఏ వరం ఎవరికి ఇస్తాడో ఎవరికి తెలుసు? కాని ఎవరికిచ్చిన వరాన్ని బట్టి వారు ఆ పనిని సంపూర్ణంగా ముగించడం కూడా కొందరికే సాధ్యం.

80 ఏళ్ళ వయస్సులో దేవుని సేవలో పరితపిస్తూ దైవంపై ఆమెకున్న పరిపూర్ణ విశ్వాసం ఆశక్తి పట్టుదల గొప్పది. దానిని అనుభవించిన వారికి ఆ సేవలోని సంతృప్తిని బట్టి ఎంతటి అనుభూతిని పొందుతున్నారో అర్థమవుతుంది. సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్. (గంటా) గారు తన వృద్ధాప్య జీవితం పూర్తిగా ప్రభువు పాదాలవద్ద ప్రార్ధనలో గడుపుతూనే, దేవుడు తనపై పెట్టిన భారాన్ని బట్టి కొన్ని సంవత్సరాలుగా అనేకమంది సాక్ష్యాలను పుస్తకాల రూపంలో ముద్రించి క్రైస్తవులకు వారి విశ్వాస జీవితంలో ప్రేరణ కలిగిస్తున్నారు. గ్రేసమ్మ గారి పుస్తకాలు కాశీ మజిలీ కథలు కావు. చీకటిలో మగ్గిపోతున్న బ్రతుకుల యదార్ధగాథల కన్నీటి ధారల నుండి శ్రమించిన బ్రతుకుల వెలుగులు. ఆ వెలుగు వెనుక ఉన్న దేవుని అదృశ్య శక్తి యొక్క సాక్ష్యాలే ఆమె ఇప్పటి వరకు ప్రచురించిన ఈ 60 పుస్తకాలు యొక్క సారాంశం. ఆర్ధిక వ్యయప్రయాసలు ఎన్ని ఉన్నను తన బిడ్డలు ఇస్తున్న సహాయ సహకారాలతో ఈ సాక్ష్య పుస్తకాల ప్రచురణ చేస్తున్నాను అంటారు సిస్టర్ గ్రేస్ విజయ గారు. ఇప్పటి తన 80వ యేట మూడు సాక్ష్యాల పుస్తకాలు ముద్రించి 60 పుస్తకాలు పూర్తి చేసిన సందర్భంలో స్వర్ణదీపిక ప్రత్యేక అభినందనలు తెలుపుతుంది.



సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్. గారిని అభినందిస్తున్న స్వర్ణదీపిక ఎడిటర్ బి. శివాజి రాజు

**ఆమె మాటల్లో...**

నా చివరి క్షణాల వరకు ప్రభువు యొక్క సువార్త సాక్ష్య సుగంధాలను అనేక మందికి అందించాలన్నదే నా తపన.

సర్వసృష్టికి సువార్త అందించాలన్నది యేసుక్రీస్తు చిట్టచివరి ఆదేశం. ఆదేశానుసారం నా ఊపిరి ఉన్నంత వరకు అనేక శ్రమలకోర్చి దైవ సేవలో ముందుకు కొనసాగుతున్న ప్రభువు బిడ్డల సాక్ష్యాలు క్రీస్తునెరుగని వారికి, ఎరిగిన వారికి దృఢ విశ్వాసాన్ని అందించాలన్నదే నా అంతిమ లక్ష్యం. పుట్టిన వారు మరణించక తప్పదు. మరణించిన ప్రతి ఒక్కరు నిత్య జీవం పొందాలి. ఇది దేవుని ప్రణాళిక. ప్రతి మానవుడు ఈ దిశగానే తన చివరి ప్రస్థానం ఉండాలి.

ఈ 60 పుస్తకాలలో 2025 జనవరిలో ఆవిష్కరిస్తున్న చివరి మూడు పుస్తకాలలో మొదటిది ప్రకాశించే ప్రభుని వెలుగు సాక్ష్యాలు. రెండవది క్రీస్తు ప్రేమ వెలిగించే సాక్ష్య దీపాలు. మూడవది దైవ పరిమళ సుగంధ సాక్ష్యాలు. ఈ పుస్తకాల ఆవిష్కరణ ఒక మహత్తరమైన దైవ బృహత్ పథకం. ఈ 60 పుస్తకాలకు ఒక వ్యక్తిని అయిన నన్ను శక్తిగా దేవుడు వాడుకున్నాడు. ఇంత గొప్ప ధన్యత దేవుడు నాకిచ్చినందుకు కృతజ్ఞతలు.

నా ప్రభువా యెహోవా, ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటి (దానను) వాడను. నా కుటుంబము ఏ పాటిది? యెహోవా నా ప్రభువా, నీవు సెలవిచ్చియున్నావు. నీ ఆశీర్వాదమునొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదించబును గాక! 2 సమూ. 7:18,29.

దావీదు చేసిన ఈ ప్రార్ధన నా జీవితంలో దేవుడు నా పట్ల చేసిన కార్యాలుగా భావించి నేనును ఇదే ప్రార్ధన పదే పదే చేసుకుంటూ ఉంటాను. రాలిన ఆకు జీవితం శాశ్వతం కాదని చెబుతుంది. అదే ఆకు మరో మొక్కకు ఎరువై జీవితాన్ని ఇస్తుంది. ఇదే నా జీవితం కూడా అనుకుంటాను. మానవ జీవితం సముద్ర కెరటాల వంటి విషాధ ఘట్టాల వలయం. దాని నుండి బయటకు తీసుకువచ్చేవి దేవుని అద్భుత హస్తాలు. ఇదే నా జీవితంలోను అనుభవ సాక్ష్యం. ఇటువంటి అనుభవ సాక్ష్యాలు అనేకం. అనేకమంది క్రైస్తవ విశ్వాసుల సాక్ష్య జీవితాలు నే విన్నప్పుడు చలించిపోయాను. దేవుడు నాతో మాట్లాడిన ప్రకారము వారి వారి జీవిత సాక్ష్యాలు గ్రంథస్తం చేయాలనుకున్నాను. అవే 60 పుస్తకాల రూపంలో ఇప్పటికి నేను పొందుపరచిన జీవిత సాక్ష్యాలు ఇకముందు దేవుని చిత్తం.

ఈ సాక్ష్య జీవితాలు నన్ను ఎంతగానో బలపరచాయి. అందుకే దావీదు ప్రార్ధన నా పక్షంగా జ్ఞాపకం చేసుకుంటాను. నా కోసం, నా బిడ్డల కోసం సదా ప్రార్ధిస్తారని ఆశిస్తున్నాను.

సదా మీ సేవలో

**సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్.** (యు.ఎస్.ఎ)

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన "స్వర్ణదీపిక" పిలుపు**



Pastor B. Noble Praveen
B.A Litt., B. D, MTh

# స్వాగత సుమాంజలి

“పాస్టర్ బి. నోబుల్ ప్రవీణ్” గారు B.A Litt., పూర్తి చేసి, ఆధ్యాత్మిక విద్యలో B. D, MTh పూర్తి చేసారు. స్థానిక సంఘంలో రక్షించబడ్డారు. చిన్న వయసులోనే దేవుని సేవకు సమర్పించుకున్నారు. ఆసియా ఖండంలోనే ప్రతిష్టాత్మకమైన వేదాంత కళాశాల ఏసియన్ క్రిస్టియన్ అకాడమీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్లో (MTh) పట్టభద్రులైనారు. తాను పుట్టిపెరిగిన స్థానిక జి. డి. యం సంఘంలో సేవలందిస్తూ, బైబిల్ అధ్యాపకునిగా అనేక బైబిల్ కళాశాలలో యవ్వనస్తులను ప్రభువు పరిచర్యకు సిద్ధపరుస్తున్నారు. TWR, Gideon వంటి ప్రపంచ స్థాయి సువార్త సంస్థల్లో నాయకునిగా పనిచేసి, స్థానిక మరియు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకత్వంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. వీరు ఇటీవల దేవుని ప్రణాళిక చొప్పున దుబాయిలోని షార్జాలో హోప్ తెలుగు చర్చి వారి ఆహ్వానం మేరకు వారి సంఘ వార్షికోత్సవానికి హాజరై దుబాయ్, షార్జా, అలైన్ తదితర UAE లోని సంయుక్త రాష్ట్రాల్లో ఉన్న తెలుగు సంఘాల్లో సువార్త పరిచర్య చేసి స్వదేశానికి తిరిగి వస్తున్న తరుణంలో ఇదే మా స్వాగత సుమాంజలి.

**ఇట్లు,**

**జి.డి.యం. చర్చి సంఘసభ్యులు అడ్డాలపాలెం, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.**

# VACANCY ANNOUNCEMENT

**THE BIBLE SOCIETY OF INDIA** is on the look out for a qualified person committed to Bible Cause for a Driver (Group D) position for our Andhra Pradesh Auxiliary, for immediate appointment.

**Driver (Group D)** Matriculates (SSC) in the age group of 18 to 25 years preferred. The candidate should have good driving skills with valid driving license.

**The post is in the pay scale of** Rs. 9600-480-14400-560-22800-600-28800 with other allowances: House Rent -Rs. 5,000/-, CCA - Rs. 1,500/-, Medical - Rs.1,700/-, Conveyance - Rs. 3,000/- and Children's Allowance - Rs. 1,500/- per child for children upto the age of 2l years who are unmarried/unemployed.

Those who are committed to the cause of the Ministry and have prior experience of 2 to 5 years in a reputed institution/organization may apply. Age/Salary will be relaxed in deserving cases depending on qualification and experience.

Those who are presently employed should produce a No-Objection Certificate from the concerned Head of the Organization. The selected candidate needs to under go a thorough medical examination in a hospital recommended by the BSI at their own cost, particularly to see if the appointee suffers from any pre-existent illness and whether he/she is fit to take up the position offered.

Applications on plain paper with detailed resume including age, education, training, experience, salary now drawing and expected, contact details, etc., along with copies ofcertificates/testimonials and two reference letters from respected leaders apart from the one from his/her previous company and a passport size photograph should be mailed to the

**Auxiliary Secretary, Bible Society of India, Andhra Pradesh Auxiliary, Bible House, Canal Centre, Chowdavaram, Guntur-522019, Ph: 7702777858, email: johnvikram@biblesociety.in**

to reach him by **31st Jan 2025**.

**సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక “స్వర్ణదీపిక” చదవండి - చదివించండి**

కథ
ఫేస్‌బుక్

# పూనాలో రిక్షావాలా!

-ప్రణవి

**సాయంకాలపు కథలు (పెద్దల జ్ఞాపకాలు) నుండి సేకరణ**

ఒక సాయంత్రం మిత్రులందరూ వచ్చారు. కొత్తవారు ఒకరు బాపట్ల వాసి. వారి కుమారుని దగ్గరకు వచ్చారట. ఆయన రాజేంద్రప్రసాద్ అన్నారు. పెద్ద మోతుబరులట! బోలెడు పొలాలున్నాయి. “హాయిగా వ్యవసాయం చేసుకోక యీ చలి దేశం మీద మోజుపడి, ఇక్కడే స్థిరపడ్డాడు!” అని వాపోయాడు. తన తోటి మూడేళ్ళ మనుమడ్ని వెంటబొట్టుకొచ్చాడు. పరిచయ్యాలయ్యాక, మనువడు జారుడు బల్లల వైపుకు పోవాలంటే, “సరే మీరు బాబుని ఆడించండి. అందరం ఇక్కడ కలిసే వాళ్ళమే! రేపు మీరొస్తే, కబుర్లాడదాం లెండి’ అన్నాను. సరేనని ఆయన మనవడితో పార్కులోకి వెళ్ళాడు.

“మొత్తానికి ఆంజనేయశాస్త్రిగారూ! సనాతనం మీద వాయగొట్టారు మీరు!” పట్టాభిరామన్ అన్నారు.

“నాకూడా నచ్చింది” కోయంబత్తూర్ వాసి వేలుమణి అన్నారు.

“సర్లెండి! గతం గతః! ఇవాళ సంగతి తేల్చండి!” జగన్నాథ అయ్యంగారు చిరాకు ప్రస్ఫుటమయ్యింది!

“మన పూనా వాసి ‘విశ్వనాథన్ గారి అనుభవాలు విందాం! అయ్యా! తమకు అభ్యంతరం లేకపోతే...” అంటూండగానే, “భలేవారే! బేషుగ్గా చెబుతా!” నవ్వుతూ నా భుజం తట్టారు.

అందరం డెబ్బయ్యవ యేటికి పైన తొంభైకి లోపు వున్న వృద్ధులయ్యే!

“నా ఉద్యోగ పర్వమంతా పూనాలోనే! అక్కడ కూడా తమిళ అసోసియేషన్ స్కూలు కూడా వుంది. మా పిల్లలు కాన్వెంటులో చదువుకుంటూనే తమిళ స్కూల్లో తమిళ్ నేర్చుకునేవారు. వాళ్ళు కాన్వెంటు ఇంటికి దగ్గరే అయినా ట్రాఫిక్ ఇబ్బంది ఎందుకని, రిక్షా యేర్పాటు చేశాము. ఆ రిక్షాలో మా ఇద్దరి పిల్లలతో పాటు మరో ముగ్గురు కాన్వెంటుకు వెళ్ళేవారు. ముఖ్యంగా అక్కడ మౌర్యా హోటల్ అనే ఫైవ్‌స్టార్ హోటలుంది. అది అక్కడ పేరు పొందిన హోటల్. అక్కడే ఎక్కువ రద్దీగా వుంటుంది. అందుకే రిక్షాలో అయితే సేఫ్‌గా వుంటుందనే అలా చేశాను. మా పిల్లలతో పాటు వెళ్ళే అమ్మాయి మట్టుకు కాన్వెంటు దగ్గరలోనే వున్న గవర్నమెంటు స్కూలుకు వెళుతుందని మా పిల్లలు చెప్పారు.

అలా రోజులు గడిచిపోతూన్నాయి. మా వాళ్ళు పెరిగి కాలేజీ పిల్లలయ్యారు. అప్పుడు పేపర్లో ఒక అమ్మాయి ఫోటో వేసి, స్కూల్ ఫైనల్స్‌లో స్టేట్ ఫస్ట్, ముఖ్యమంత్రి నుండి అభినందనలు పొందిన విషయం చేశారు. ఆ పేపరు



మా అమ్మాయి నాకు చూపి, 'రోజూ మా రిక్షాలో వచ్చే 'మీనాకుమారి' అనడంతో మాకు చెప్పలేనంత ఆశ్చర్యం, ఆనందం కూడా కలిగింది. మన పిల్లలకు బాగానే ఫీజులు కట్టి కాన్వెంటులో చదివించాం కానీ వాళ్ళ ఫోటోలు పేపర్లలోకి రావడం లేదే అని వొకింత అసూయో, చిన్నతనమో అనిపించింది మాకు! సరే! మనం పిల్లల ముందు బయటపడకూడదని, ఇద్దరం అనుకుని, "సరే! అది మనకెందుకు గానీ, మీరు పాసైనందుకు మీకు రేపు మంచి పార్టీ! సరేనా?" అన్నాను. పిల్లలిద్దరూ 'ఓకే డాడీ' అన్నారు ఆనందంగా. 'ఎక్కడ పార్టీ?' ఇద్దరూ ఒకరిలో ఒకరు తర్కించుకోడం కనిపించి, నేను నవ్వు కుంటూ ఇవతలికి వచ్చాను. "విశ్వనాథన్ గారు చెపుతుండగా, "మీ పిల్లలు కవల పిల్లలా?" వేలుమణి అడిగారు.

"నోనో! పెద్దోడు ఒక యేడు ఫెయిలయ్యాడు. కాబట్టి అమ్మాయి వాడి క్లాసుకొచ్చింది. అలా ఇద్దరూ ఒక క్లాసు పిల్లలయ్యారు" విశ్వనాథన్ అన్నారు.

"మొత్తానికి అమ్మాయి చురుకైనదే! మీరు కానివ్వండి!" అన్నారు ప్రకాష్.

"ఆ పిల్లే కదా డాక్టర్ విద్య! మన ఆస్టిన్‌లో వుంది. అబ్బాయి గణేశన్ యిక్కడ సాఫ్ట్‌వేర్ వున్నాడు" అంటూ ప్రారంభించాడు విశ్వనాథన్.

"మౌర్య హోటల్ కాంపౌండ్ పక్కన రిక్షా నిలిపి, కూతుర్ని వెంటబెట్టుకుని రిక్షావాలా రంగదేశాయ్, లోపలికి వస్తూంటే, కూతురు ఆశ్చర్యపడి 'ఇక్కడికా?' అంది. 'నువ్వే అడిగావు కదమ్మా! ఇక్కడ దోశ, ఐస్క్రీం చాలా బాగుంటాయన్నారు. నా రిక్షా ఫ్రెండ్స్, ఒకసారి తినాలని వుంది పప్పా' అన్నావు! 'అక్కడ దోశ నూట యాభై రూపాయలుంటది. ఐస్క్రీం యే రెండొందలలో వుంటుంది. నాకు అంత శక్తి లేదు తల్లీ! అయితే ఒక మాట! నువ్వు బాగా చదివి, మంచి మార్కులతో



పాసయ్యావనుకో అప్పుడు నీకు తప్పకుండా ఇక్కడ నీ ఆశ తీరుస్తా! ఇప్పటి నించే నా ప్రయత్నం నాది. నీ ప్రయత్నం నీది అన్నాను కదా తల్లీ! అందుకే రా, నీ ఆశ సంతోషంగా తీర్చాలని నిన్నక్కడికి తీసుకురావడం!' అనగానే సంతోషంలో కూతురు తండ్రి చేతిని ముద్దుపెట్టుకుని, గుండెకు హత్తుకుంది.

"అక్కడికి వచ్చేది ధనిక వర్గం. సూటు బూట్లతో ఢాంబీకంగా వుండేవారే! ఈ సామాన్యులని చూచి, అందరూ ముఖాలు చిట్లించుకోడమే!

"హాల్లోకొచ్చి, ఎదురైన బేరర్‌ని తినడానికి ఎటు వెళ్ళాలని అడిగాడు. అతను కిందా పైనా చూసి, రమ్మని తన వెంట మిగతా జనంలేని టేబుల్ వద్ద కూర్చోమన్నాడు. మెనూ ఇచ్చి, 'డబ్బులు ఎక్కువవుతాయి యీ హోటల్లో! ఉన్నాయా?" అనుమానంతో అడిగాడు బేరర్.

"ఓ! నాకు తెలుసు! ఇదిగో!" అని జేబులోని అయిదువందలు రూపాయలు తీసి, చూపాడు.

"సరే! మెనూలోని చార్జీలను చూసి, ఏం కావాలో చెప్పు!" అన్నాడు.

"ఆ పుస్తకం వద్దుగానీ, మా అమ్మాయికి ఒక మంచి దోశ, ఒక ఐస్క్రీం తెచ్చియ్యి!" అన్నాడు.

"మరి నీకు?"

"వద్దులే!" అని లేచి, కొంచెం ముందుకెళ్ళి ఆ బేరర్‌తో చిన్నగా "ఇదిగో బాబూ! నేను రిక్షావాడిని. ఆ పిల్ల నా కూతురు. కష్టపడి చదివించా. స్కూల్లోనే కాదు, మన రాష్ట్రంలోనే ఎక్కువ మార్కులతో పాసయ్యింది! కనక మంచి రుచిగా దోసె చేసి తెచ్చి పెట్టు బాబూ! నీకు పుణ్యముంటది!" అని చిన్నగా చెప్పి, అతను తల వూపి వెళ్ళగానే, వచ్చి తన సీట్లో కూర్చున్నాడు.

"ఏంటి పప్పా బేరర్‌తో ఏం చెప్పావు?" అడిగింది.

"లేదమ్మా! మొదటిసారి వచ్చాం కదా! అందుకే మంచి రుచిగా దోశ చేయించమన్నా!" అన్నాడు నవ్వుతూ.

"ఆ బేరర్ రిక్షావాడి మాటలకు ముగ్ధుడయ్యాడు. వెంటనే మేనేజర్ దగ్గరకెళ్ళి వీరి గురించి చెప్పాడు. అది విని మేనేజర్ ఆనందపడ్డాడు. "అలాగా! అని టేబుల్ మీద వున్న న్యూస్ పేపర్ తెరిచి చూచాడు ముఖ్యమంత్రి మీనా కుమారిని అభినందించిన ఫోటో చూచాడు. "పద! నేను చూడాలి!" అంటూ, బేరర్ వెంట మేనేజర్ వచ్చాడు.

"వస్తూనే రిక్షా మనిషికి చేతులు చేర్చి నమస్కరిస్తూ "ఆహా! ఎంత సుదినం రంగదేశాయ్ యీ రోజు! మీ వంటి

సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి

అదృష్టవంతులు “కష్టేఫలి” అని భావించి జీవించేవారు. రాష్ట్రంలో ఫస్ట్ రాంక్ సాధించిన తమ కూతురు ఇక్కడికి రావడం మాకు  పరమ సంతోషం! మీకు సాదర సన్మాన, సత్కారాలు చేసుకునే అవకాశం మాకు దక్కినందుకు ఆ దేవదేవుడికి కృతజ్ఞతలు” అని, బేరర్‌ని “వీరిని మన విఐపి లాంజికి తీసుకువెళ్ళు! ఆ పాప నడిగి తనకేమి కావాలో అని రెండు సెట్లుగా తెచ్చి వారికి సర్వ్ చెయ్యి! నేను మళ్ళీ వస్తా!” అని వెంటనే వెళ్ళిపోయాడు.

“అయ్యా రండి!” బేరర్ మాటల తీరు మారింది. వారిని లిఫ్ట్‌లో తొమ్మిదవ అంతస్థులోని విఐపి హాల్లోకి తీసుకొచ్చి, కూర్చోబెట్టాడు. అబ్బ! ఆ హాలు అలంకరణలతో స్వర్గధామంలా వుంది. అది దాదాపుగా మూడొంతలు నిండి వుంది. కోటు వాలాలందరూ కుతూహలంగా చూస్తున్నారు. వీరి వంక, బేరర్ వెళ్ళిపోయాడు.

అయిదు నిమిషాలలో ఇద్దరికీ దోశలు తెచ్చాడు. రిక్షావాలా ఆశ్చర్యంగా చూస్తే, “మాట్లాడకుండా తినండి! పాపా! ఐస్‌క్రీం సంగతి తర్వాత. ఇంకా ఏమి ఇష్టమో చెప్పు! మేనేజర్ కోరింది ఇమ్మన్నారు” అన్నాడు.

ఆ పాపకి మాత్రం యేం తెలుసు? “సరే! నేనే తెస్తా!” అని బేరర్ వెళ్ళిపోయాడు. ఇద్దరూ ఆనందంగా ఆరగించే సరికి బేరర్ ఇద్దరికి పెద్ద కప్పుల వంటి ఆపం, కొబ్బరిపాలు రెండు కప్పులలో తెచ్చి, ఈ కొబ్బరిపాలలో ముంచుకొని తినవచ్చు. పక్కనున్న కుర్మాతో తినవచ్చు. తరువాత ఇంకా యేమన్నా కావాలన్నా సరే! లేదా ఐస్‌క్రీం చాలన్నా సరే! మీ ఇష్టం!” అన్నాడు బేరర్. హాల్లోని వారి చూపులంతా వీరి మీదే!

“అప్పుడే మేము దంపతుల మిద్దరం మా ఇద్దరి పిల్లలతో విఐపి లాంజ్‌కి వచ్చి మాకు చెప్పిన సీట్లలోకి చేరాము. అంతలో హోటల్ మేనేజర్, మరొక సహాయకుడితో లోపలికొచ్చి, “ఎక్స్‌క్యూజ్‌మీ రెస్పెక్టెడ్ లేడీస్ అండ్ జెంటిల్‌మన్! ఇప్పుడు మీకొక సర్‌ప్రైజ్! ఇదుగో ఇలా చూడండి! వీరు మిస్టర్ రంగదేశాయ్! వృత్తికి ఆయన రిక్షావాలా! వారి కుమార్తె మీనాకుమారి! ప్రభుత్వ పాఠశాలలో ఫైనల్స్‌లో స్టేట్‌ఫస్ట్‌గా వచ్చింది. అందుకు అభినందిస్తూ మన చీఫ్ మినిస్టర్ గారు దీవించిన ఫొటో యీ రోజు అన్ని పేపర్లలో వచ్చింది. తండ్రి రంగదేశాయ్ ఆమెకు ఘనంగా పార్టీ ఇవ్వాలని మన హోటల్‌కి రావడం మాకు ఆనందం కలిగించింది. “కష్టేఫలి” అనే నానుడికి వీరు ప్రత్యక్ష సాక్ష్యం! కనుక, మీ అందరి సమక్షంలో, మీ కరతాళ ధ్వనుల మధ్య వారిద్దరికి హోటల్‌ల మౌర్య మేనేజ్‌మెంట్ వారు చేస్తున్న సత్కారం!” అని మేనేజర్ తండ్రికి పూలదండ వేసి, శాలువ చుట్టారు. తరువాత శాలువని మీనాకుమారికి చుట్టి, పుష్పగుచ్ఛా నిచ్చారు. అంతా లేచి కరతాళధ్వనులు చేశారు. చాలామంది వచ్చి అభినందనలు తెలిపారు. కొందరు విజిటింగ్ కార్డులిచ్చి, ఎలాంటి సాయంకావాలన్నా, సంప్రదించ మన్నారు. చివరగా, మా పిల్లలూ, మేము కూడా వెళ్ళి అభినందించాము. అంతా అదొక మరపురాని అనుభవం” అన్నారు విశ్వనాథన్. అవన్నీ ప్రెస్‌వాళ్ళు ఫొటోలతో ప్రచురించారు.

“చాలా బాగుంది సార్ మీ అనుభవం!” కేరళ వాసి శ్రీ వెంకటేశ్వరన్ గారన్నారు.

“ఆగండి! అప్పుడే క్లైమాక్ కాదు. వినండి! మరో ఆరేళ్ళ గడిచాయి! మావాడు ఇంజనీరయ్యాడు. మా పాప డాక్టర్‌గా హౌస్‌సర్జన్ చేస్తుంది.

“ఆ రోజు ఒక గవర్నమెంట్ కారు హోటల్ మౌర్యలోకి వచ్చి, పోర్టికోలో ఆగింది. బంట్రోత్తు దిగి, డోర్ తెరిచాడు. డిప్యూటి కలెక్టర్ మీనాకుమారి దిగి వడివడిగా ముందుకు సాగింది. వెనుక తండ్రి రంగదేశాయ్ మంచి దుస్తులలో దిగి అనుసరించాడు. ఆ వెనుక ఒక సంచిలో పూలమాల, శాలువ, ఇంకేవో కలిపి బంట్రోతు పట్టుకుని, గబగబా ముందుకు వెళ్ళి “కలెక్టర్‌గారొస్తున్నారు. తప్పుకోండి” అంటూ లోనికి వెళ్ళి ‘మేనేజర్ గారు కావాలి! కలెక్టర్ గారొస్తున్నారు’ అని హెచ్చరించాడు.

అక్కడకు వస్తున్న మేనేజర్ అది విని, గబగబా వచ్చాడు.

డిప్యూటి కలెక్టర్ మీనాకుమారి చేతులు జోడించి నమస్కరించి, “అయ్యా! మీ ఆదరణాభిమానంతో, మీ ఆశీస్సులతో నేను చదవులో నెగ్గి, మన వూరికి డిప్యూటీ కలెక్టర్‌గా వచ్చాను! ముందుగా నా కృతజ్ఞతలు తెలుపుకుంటాను! నాన్నగారూ! మీరు రండి!” అనగానే రిక్షావాలా రంగదేశాయ్ నమస్కరించి, పూలమాల ఆయనకు వేశాడు. తరువాత శాలువ మీనాకుమారి వేసింది. తరువాత బేరర్‌ని అడిగింది. అతను వచ్చాడు. అతనికి శాలువతో సన్మానించింది! ప్రెస్‌వాళ్ళు కళ్ళు జిగేల్‌మనిపించారు. తమ కెమెరా ఫ్లాష్‌లతో! రంగదేశాయ్ బేరర్‌కి యేదో వస్తువు బహుకరించాడు. అదండీ సంగతి! హృదయాన్ని కరిగించే ఘట్టాలివి! ఇవి మా కళ్ళారా చూసినవి! ఇవి ఎప్పుడో న్యూస్‌గా వచ్చినట్టు గుర్తు!” అని ముగించారు. విశ్వనాథన్.

అందరూ సంతోషంగా కరతాళధ్వనులు చేసి “కష్టేఫలి” అంటే యేమిటో విశదీకరించారు.

**స్వర్ణదీపికలో మీ వ్యాసాలు,**
**మీ ప్రకటనలు,**
**విరాళాలు పంపదలచినవారు**
**ఈ క్రింది ఫోన్ నెంబర్‌ను**
**సంప్రదించగలరు.**
**7207207281**

# పవిత్ర తల్లులు పారిశుధ్య కార్మికులు

**-దీక్షా ప్రసాద్,** సీనియర్ జర్నలిస్ట్





ప్రతివారికి తమదైనందిన జీవితంలో ఉషోదయ ఉషస్సులతో మొదలవుతుంది. విద్యార్థులు బడులకు, కాలేజీలకు ఉద్యోగులు ఉద్యోగాలకు పరుగెత్తేందుకు సూర్యోదయం స్వాగతం పలుకుతుంది. వీరికి మాత్రం ప్రతి రాత్రి పని మొదలవుతుంది. మనిషి రోడ్డున పడ్డాడు. జీవితం వీధిపాలు అన్నచందంగా వీరి వ్యధ. వీధి రోదన జనారణ్య రోదనగా మిగిలింది. జీవితంలో సగం నిద్దురకే సరిపోతుంది. వీరి సగజీవితం వీధుల్లోనే సరిపోతుంది. రోడ్లపైన పరిసరాలలో అపరిశుభ్రంగా ఉన్న దుర్గంధమైన వ్యర్థాలు వీరికి దర్శనం ఇస్తాయి. ప్రతి రోజు తమన దైనందిన జీవితంలో వ్యర్థాలను, దుర్గంధాలను, దుమ్ము ధూళి శుభ్రపరచటానికి తమ విధినిర్వర్తించ డానికి ఆయత్తమవుతారు. వీధులు, కాలువలు శుభ్రం చేసే వీరిపట్ల సమాజం పాకీజాలుగా ఒకరకంగా అంటరాని వారిగా చూడబడతారు. ఒక తల్లి బిడ్డ అశుద్ధం శుభ్రపర్చడంలో చూపించే శ్రద్ధ వీరు వీధులను, పరిసరాలను అపరిశుద్ధత నుండి పరిశుద్ధంగా చేయడం వీరి దినచర్య. వీరి జీవితాల్లో వీరి పని తగ్గట్టుగా వేతనాలు గాని, వీరి ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు తగిన శ్రద్ధచూపటం లేదని వేదన చెందుతారు. పాకీజాలు కాదు పవిత్ర తల్లులుగా వీరిని సమాజం గుర్తిస్తే సమాజ హితాయా అవుతుంది. పరిసరాలు శుభ్రంగా ఉంచే వీరి జీవితాల్లో చాలీ చాలని జీతాలు ఆవేదన వేదనలు తప్ప నిలుస్తున్నాయని వీరు వాపోతున్న పరిస్థితి కన్పిస్తుంది.

భారత దేశానికి సరిహద్దుల్లో పనిచేసే సైనికులు ఎంత ప్రాముఖ్యమో పరిసరాలు. ప్రజల ఆరోగ్యాలను వీరి జీవితాలు పణంగా పెడుతున్నారనేది నిర్వివాదాంశం. స్వచ్ఛభారత్‌లు ప్రజలలో ఎంత మాత్రము ప్రభావితం చేశాయో లేదోగానీ వీరిని మనుషులుగా చూడటం లేదనేది వాస్తవం కాదా? ఒక్కరోజు మన ఇల్లు శుభ్రం చేసుకోక పోతే ఎంత అపరిశుభ్రంగా ఉంటుందో వీరు వీధుల్లో అడుగు పెట్టకపోతే అడుగడుగునా దుర్గంధం, అపరిశుభ్రత అంటువ్యాధులు విజృంభించటం ఖాయం. వీరిని సాటి మనుషులుగా ఆదరిద్దాం. సహకరిద్దాం. ప్రభుత్వాలు కూడా వీరి వెతలకు తగినట్టు వేతనాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

*

సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతావాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక "స్వర్ణదీపిక" చదవండి - చదివించండి

# AN AMAZING BOOK BY SURESH VANGURI




**Contact 9848516667**

**500/-**
including
courier charges


**2025 సంవత్సరం ప్రతి దినం పఠించదగ్గ గ్రంథం**

- ♦ బైబిల్ గ్రంథం పరిచయం ఉన్న వారికే కాదు అందరికీ అవసరమే.
- ♦ అనేక జీవన విలువలు తెలుసుకునే మంచి గ్రంథం జీవితం.
- ♦ సత్యం తెలుసుకోవాలి సత్యంలో ఎదగాలి “జీవితం” మౌలిక పాఠాలు నేర్చుకోవాలి.
- ♦ అదే మానవకోటి వ్యక్తిత్వ వికాసం అదే జీవితం పుస్తకం పరమార్థం.
- ♦ 365 రోజులు దినములు లెక్కించుకుంటూ సత్యములోకి అడుగులు వేస్తూ
- ♦ స్వేచ్ఛా విహంగాలమై వెలుగు వైపు దూసుకుపోయే జీవిత బావుట వంగూరికే సాధ్యం.
- ♦ మతభేదం లేక అందరూ చదవ దగ్గ పుస్తకం “జీవితం”.

**ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఆత్మ జ్ఞాన మేలుకొలుపు - సువార్త సంఘాల సమైఖ్య శక్తికి కొత్త మలుపు - ఇదే మన “స్వర్ణదీపిక” పిలుపు**

# The Rise of the Son Over the Sunrise State




Monday , Jan 27 , 2025

January 23, 2025 On January 23, 2025, Minister Nara Lokesh, National General Secretary of the Telugu Desam Party, and prized son of a proud father, Andhra Pradesh Chief Minister Nara Chandrababu Naidu, celebrates his 42nd birthday. Lokesh has emerged as a pivotal figure in Andhra Pradesh's political landscape, earning respect for his innovative vision, dedication to public welfare, and resilience in the face of challenges. His leadership symbolizes a promising future for the Sunrise State.

## A Legacy of Vision and Education

Born into the illustrious Nara family, Lokesh was raised amidst an environment of public service. As the grandson of the legendary ex-CM Nandamuri Taraka Rama Rao (NTR), Lokesh inherited a rich political legacy and a commitment to serving the people. NTR's transformative leadership and Chandrababu Naidu's administrative excellence have profoundly influenced Lokesh's vision for Andhra Pradesh.

After completing his under graduate studies in Management Information Systems at Carnegie Mellon University and an MBA from Stanford University, Lokesh returned to India equipped with world-class education and a passion for transforming Andhra Pradesh.

Before stepping into active politics, Lokesh successfully contributed to the growth of Heritage Foods, a family enterprise. His entry into public life in 2014 as the General Secretary of the TDP marked the beginning of his commitment to addressing the state's developmental challenges.

## Transformative Leadership as Minister

Nara Lokesh currently serves as Andhra Pradesh's Minister of Information Technology, Electronics and Communications, and Human Resources Development. His tenure has been defined by transformative policies and an emphasis on innovation.

During his earlier term as Minister of Panchayati Raj and Rural Development (2017–2019), Lokesh implemented ground breaking reforms that earned him accolades like the Panchayat Raj Innovation Award. He also drove advancements in rural sanitation, drinking water, and digital governance, positioning

సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక “స్వర్ణదీపిక” చదవండి - చదివించండి

Andhra Pradesh as a model state in rural development.

In his current role, Lokesh has focused on leveraging technology to create opportunities for youth, attract global investments, and make Andhra Pradesh a hub for technological excellence. His initiatives have revitalized the IT sector, fostered employment opportunities, and positioned the state as a leader in digital transformation.

### Resilience Amid Challenges: The Mangalagiri Journey

In 2019, Lokesh contested the Mangalagiri assembly seat but faced defeat. Instead of being discouraged, he took this as an opportunity to redouble his efforts. Lokesh remained actively involved with the people of Mangalagiri, addressing their issues and initiating developmental projects.

This unwavering commitment bore fruit in 2024, when Lokesh contested the Mangalagiri seat again and secured a landslide victory, winning by over 90,000 votes. His journey highlights his resilience, perseverance, and ability to turn setbacks into stepping stones for success.

### Connecting with People: Yuva Galam Padayatra

A defining chapter of Lokesh's political journey is the Yuva Galam Padayatra, during which he walked over 4,000 kilometres across Andhra Pradesh. This remarkable feat demonstrated his determination to understand the ground realities and engage directly with citizens. By listening to their concerns and aspirations, Lokesh earned the trust and admiration of people from all walks of life.

### A Leader for the Digital Age

Lokesh is known for his accessibility and innovative use of digital platforms. An active presence on X (formerly Twitter), he has used social media to address grievances, share updates, and engage with the public. His willingness to assist anyone in need, even members of the opposition, reflects his inclusive approach to governance.

Under his leadership, the Telugu Desam Party achieved a historic milestone in 2024, surpassing one crore members in Andhra Pradesh. This achievement underscores his ability to mobilize and inspire people, particularly the youth, to participate in the state's political process.

### Awards and Recognition

Lokesh's contributions to governance and technology have earned him several accolades. These include the "Digital Leader of the Year" award by Business World in 2018 and the Skoch Person of the Year award, recognizing his efforts to leverage technology for social and economic development.

### Carrying Forward a Legacy of Excellence


As the grandson of NTR and the son of Chandrababu Naidu, Lokesh has embraced the responsibility of carrying forward his family's rich political legacy. NTR's revolutionary reforms and Chandrababu Naidu's futuristic vision continue to inspire Lokesh's endeavours. His work reflects the values of integrity, innovation, and inclusivity that define the TDP's ethos.

Poised to play a larger role in Andhra Pradesh's political future, Lokesh is widely regarded as a natural successor to his father's leadership. His dedication to the welfare of the people, coupled with his progressive vision, positions him as a transformative leader for the years to come.

### A Bright Future for Andhra Pradesh

On his 42nd birthday, Nara Lokesh's journey serves as an inspiration to aspiring leaders and a testament to the power of resilience and commitment. His contributions to Andhra Pradesh's growth and development are paving the way for a brighter future. As the Sunrise State continues its march toward progress, Lokesh's leadership promises to guide it to new heights.

On behalf of the Editors Guild of South India, President Deeksha Prasad extends warm wishes to Nara Lokesh, wishing him a long life and continued success in all his political endeavours.



-G Deeksha Prasad
President Editors Guild of South India

# Is Life Meaningless?
# A Journey through Philosophy and Faith

Noah S Kolikapudi




‘*Uncertainty is the only certain thing in life*’ goes a saying. Can you imagine a life without questioning its purpose, meaning, suffering, and justice? Probably not. Ecclesiastes, one of the three wisdom books in the Bible, grapples with such fundamental questions. It doesn’t shy away from asking hard questions, much like a battered and disillusioned individual who has tried everything in life and feels hopeless.

The world seems absurd, lacking a set pattern. As Ecclesiastes points out, you never know what will happen next: to you, your loved ones, or the world. Life is like fleeting smoke, impossible to grasp or control. Efforts to make sense of it through theories or frameworks are often metwith randomness. The writer (Qoheleth/Preacher) terms pleasures, toil, and even wisdom as meaningless, chasing after the wind.

This might sound like a grim view of life, but Ecclesiastes resonates deeply with our present-day experiences.

## Life’s Big Questions

What’s the point of it all? Why do the innocent suffer? Why does injustice prevail? Where is God at work in all this? For a moment, let’s leave the big questions aside and reflect on our personal lives. Are you happy with everything that has happened or is happening? Perhaps not.Regret of past mistakes, pain from betrayal, failed relationships, workplace conflicts, financial struggles, illness, and fear. Life can feel like an endless series of disappointments punctuated with brief consoling moments.



Each day, the world seems more chaotic, throwing new questions our way. How does one trust God, hope, and follow Him in such precarity? Most importantly, does God dislike us for asking these questions? Definitely not.

## Finding Meaning Amid Uncertainty

Ecclesiastes doesn’t end on a hopeless note. After its honest, even pessimistic reflections, it offers a key insight: to enjoy the simple pleasures of life and cherish relationships is a gift from God. While this might sound simplistic at first, the wisdom here is profound. Acknowledging that we have little to no control over anything in life, the book encourages us to trust in God’s sovereignty and wisdom. The lesson it teaches is to letgo of the illusion of control and learn to heartfully say, ‘If God wills…’.

This echoes the message of the Book of Job, another wisdom text.Job’s story explores the mystery of suffering. A righteous man, Job endures immense loss and seeks an explanation from God. Instead of offering a direct answer, God responds by showing Job the vastness of creation and the complexity of His wisdom.Humbled but not humiliated, Job recognizes the limitations of human understanding and submits to God’s sovereignty. This humility, the recognition that God’s wisdom is beyond our comprehension might be a little hard to swallow. But we must understand that God is not a ruthless master asking his servants to be silent and exist. God is a loving parent who is asking us to trust him even when answers remain elusive, much like a loving parent to a five-year-old kid. More importantly, if you have questions, ask. God doesn’t hate us for asking questions, he is patient enough to respond in our own ways of understanding.

సార్వత్రిక క్రైస్తవ జనవాణి - సమైక్యతాబాణి - క్రీస్తు మార్గ పురోగామి మన పత్రిక “స్వర్ణదీపిక” చదవండి - చదివించండి

# The Week of Prayer for Christian Unity

Ashok Kumar Korukonda,
(Regional Secretary, Telugu Catholic Bishops' Council, A.P)



**Observed from January 19 to 25, 2025, in various churches across the world and in India**

The themefor the year 2025 observance was **"Do You Believe in This?"** from Gospel of John 11:17-27.

This annual event, which fosters Christian unity through prayer, is promoted by the Catholic Bishops' Conference of India (CBCI) and the National Council of Churches in India (NCCI).

The week of Prayer was jointly prepared by the Dicastery for "Promoting Christian Unity" and the "Commission on Faith" and "Order of the World Council of Churches". The guiding biblical text for the Week of Prayer for Christian Unity 2025 comes from John11:17-27. The theme for the week, "Do you believe this?" (v. 26), takes its cue from the dialogue between Jesus and Martha when Jesus visited the home of Martha and Mary in Bethany following the death of their brother Lazarus.



Eccuminical Prayer Parteners Vijayawada, Andhra Pradesh

This scripture invites Christians to reflect on the fundamental question of "faith" that unites them to reconnect with their shared Christian heritage, deepening faith that binds them together.

**The Council of Nicaea:** This year marks the 1,700th anniversary of the first Christian Ecumenical Council, (325 AD -2025) held in Nicaea, near Constantinople in 325 AD. The text of this Creed was revised and expanded at the Council of Constantinople in 381 AD, where the condemnations were removed. This is the form of the profession of faith that Christian churches today recognize as the Nicene-Constantino politan Creed, often referred to simply as the "Nicene Creed".

Agreement on the text of the Creed was a matter of defining the essential common foundations on which to build local communities that recognized each other as sister churches, each respecting the diversity of the other.

This commemoration provides a unique opportunity to reflect on and celebrate the common faith of Christians, as expressed in the Creed formulated during this Council; a faith that remains alive and fruitful in our days. The Week of Prayer for Christian Unity 2025 offers an invitation to draw on this shared heritage and to enter more deeply into the faith that unites all Christians.

It should be remembered that this year celebration of Easter coincidence, with the anniversary year of 2025, this great feast will be celebrated on the same date ie., Easter Sunday, 20 April 2025 by the Eastern and Western churches.

This week-long observance provides a special opportunity for Christians to reflect on and celebrate their unity in Christ, transcending denominational differences.

# Is Life Meaningless? A Journey through Philosophy and Faith

## Living amid Life's Chaos

These wisdom books teach us the need to take life as it comes while fully trusting in God's sovereignty and wisdom. Being prepared for life's challenges with knowledge and experience is indeed good. But true wisdom is knowing that God is the author of life and aligning our will with His. In such precarious and volatile lives, how can we face life and ensure peace in our hearts? Our teacher and Lord, Jesus Christ ensures that he is "greater than Solomon" (Matthew 12:42), who is presumed to be the author of Ecclesiastes. Learning to trust and abide in him while taking each day as it comes is the way forward.

When we do not focus on God, we can't experience peace in the middle of the overwhelming anxieties in the world. When we look unto him and follow, he ensures "peace that surpasses all understanding" (Philippians 4:7), which might not be comprehended by human logic. He, being the author of Life provides rest, comfort and peace to our weary souls. *


"స్త్రీలందరిలో నీవు ఆశీర్వదింపబడిన దానవు." లూకా 1:42
JUBILEE 2025
PILGRIMS OF HOPE
అందరికీ ఆహ్వానము
DIOECESIS VIJAYAVADANA
DUC IN ALTUM
గుణదల లూర్దుమాత మహోత్సవము-2025
గుణదల, విజయవాడ కతోలిక పీఠము
ఫిబ్రవరి 9, 10,11 తేదీలలో
ఆది, సోమ, మంగళ వారములలో
నవదిన జపములు :
2025, జనవరి 31, శుక్రవారం నుండి
ఫిబ్రవరి 08 శనివారం వరకు
పతాకావిష్కరణ :
మహా ఘన. తెలగతోటి జోసఫ్ రాజారావు
SMM విజయవాడ పీఠాధిపతులు
మహా ఘన. తెలగతోటి జోసఫ్ రాజారావు, SMM
విజయవాడ పీఠాధిపతులు

"Marriage is honourable in all..." Heb. 13:4

మీ పిల్లల వివాహం కొరకైన
అన్వేషణలో ఉన్నారా?

సమగ్ర సమాచారం కొరకు
ఇప్పుడే సంప్రదించండి

# www.indiachristianmatrimony.com

- 12,000 Profiles
- 300 Associates
- India and Abroad

## www.specjobs.in
(Find Your Dream Job)

## Jesus Christ Helping Hands
(Campaign for collection of used cloths for poor & needy)

## www.specdigitalsales.com
(A wide Spread business Platform)

**+91 888 5073 555**
**+91 888 5428 555**



Dr. S. Abraham
CEO

# 201 & 203, 2nd Floor,
Amruthavani Centre, Sebastian Road,
Sec'bad-500 003

RNI Regd.No.52996/95
Printing Date 15-01-2025
Title Code
APTEL04580
సంపుటి 30 / సంచిక 1,2
పేజీలు 40, విడిప్రతి 50/-రూ॥లు




if undelivered Please return to: Printed, Edited, Published and Owned by Sri B.Sivaji Raju, 26-14-17, Lavanya Residency, Opp Zymkhana Ground, Vijayawada - 520 003 . Ph : 7207207281, 9392135100